# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 6, అక్టోబర్ 2023 16 పేజీలు


### సింగరేణి కార్మికులకు దసరా కానుకగా

## రూ.711.18 కోట్ల లాభాల బోనస్



- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో నిధుల విడుదల
- ఈ నెల 16న ఉద్యోగుల బ్యాంక్ ఖాతాల్లో జమా
- ప్రకటించిన సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కార్మికులకు దసరా కానుకగా లాభాల వాటా బోనస్ రూ.711.18 కోట్లను ఈ నెల 16వ తేదీన చెల్లించనున్నట్లు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీదర్ గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

2లో...



### నేడు సిఎం అల్పాహార పథకం

## ప్రారంభం

2 లో..

- నేడు లాంఛనంగా ప్రారంభించనున్న సిఎం కేసీఆర్
- జగిత్యాల జిల్లాలో మూడు పాఠశాలలో ప్రారంభం

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. విద్యార్థుల సంఖ్య, హాజరు శాతం పెంచేందుకు ఒకవైపు బడిబాట, మరోవైపు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ విద్యాసంవత్సరం మెను కూడా పెంచారు.

### నెరవేరనున్న పట్టణ ప్రజల

## చిరకాల కోరిక



2 లో..



### నేడు 100 పడకల ఏరియా ఆస్పత్రి ప్రారంభం

**కోరుట్ల, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్లుగా పట్టణ ప్రజల చిరకాల కోరిక రూ. 12కోట్ల 50లక్షలతో నిర్మించిన వంద పడకల ఆసుపత్రిని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శుక్రవారం ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రిలో ఆధునాతన వైద్య పరికరాలు, మౌళిక సదుపాయాలు కల్పించామన్నారు. ఈ ఆసుపత్రి ద్వారా కోరుట్ల నియోజకవర్గ ప్రజలకే కాకుండా ఇటు కథలాపూర్, అటు మేడిపల్లి మండలాల ప్రజలకు సైతం వైద్య సేవలు అందించబోతున్నామన్నారు.

### అభివృద్ధి కోసం

## నిరంతరం కృషి చేస్తా

రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్



2లో...

**ధర్మపురి,ప్రభాతవార్త :** ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి నియోజకవర్గ కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయల విలువచేసే అభివృద్ధి పనులు గురువారం ఆయన ప్రారంభించారు.

### నేటి నుంచి సింగరేణిలో

## నామినేషన్లు

- నేడు, రేపు నామినేషన్ల స్వీకరణ
- కార్మిక సంఘాలకు ఆహ్వానం పంపిన రిటర్నింగ్ అధికారి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్ సంస్థలో కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల నామినేషన్లు నేడు, రేపు జరుగుతాయి. షెడ్యూల్డ్ తేదీ ప్రకారం ఈ నెల 6, 7 తేదీలలో నామినేషన్లు వేయాలి. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసులు సింగరేణిలో అర్హత గల అన్ని కార్మిక సంఘాలకు నామినేషన్లు వేయాలని మెయిల్ ద్వారా ఆహ్వానం పంపించారు. అలాగే ఎన్నికల నిర్వహణ కోసం సునీల్ కుమార్ సాహూ అనే అధికారి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరిస్తారని సింగరేణి ఎన్నికల అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమీషనర్ (సెంట్రల్) హైదరాబాద్ కార్యాలయం నుంచి వెలువడింది.




# నేడు సిఎం అల్పాహార పథకం ప్రారంభం

మొదటి పేజి తురువాయి..

విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా రాగిజావ, వారంలో మూడుసార్లు అందచేస్తున్నారు. పాఠశాలలను మరింత పటిష్టపరిచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టింది. దసరా కానుకగా నేడు అల్పాహార పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు జగిత్యాల జిల్లా కేద్రంలో గల ధరూర్ కాలనీ హైస్కూల్, ధర్మపురి నియోజకవర్గంలోని చందోలి జెడ్‌పిహెచ్ ఎస్ హైస్కూల్ , కోరుట్ల నియోజకవర్గంలోని జెడ్‌పిహెచ్‌ఎస్ మాదాపూర్ హైస్కూల్లో సీఎం అల్పాహార పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం కింద లబ్ధి చేకూరనుంది. ఉదయం 8 గంటల 45 నిమిషాలకు విద్యార్థులకు అందించనున్నారు. ఈ మేరకు అధికారులు విదివిధానాలను రూపొందించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నారు. సోమవారం ఇడ్లి, సాంబారు, లేదా గోదుమ రవ్వ ఉప్మా, చట్నీతో అల్పాహారాన్ని అందించనున్నారు. మంగళవారం పూరి ఆలుకుర్మ లేదా టమాట బాత్ సాంబారు అందచేయనున్నారు. బుధవారం ఉప్మా సాంబారు, బియ్యం రవ్వ కిచిడి చట్నీ, గురువారం చిరుధాన్యల ఇడ్లి, సాంబారు, లేదా పొంగల్ సాంబారు, శుక్రవారం ఉగ్గాని అటుకులు చిరుధాన్యల ఇడ్లి చట్నీ, లేదా బియ్యం రవ్వ కిచిడి చట్నీ, శనివారం పొంగల్ సాంబారు లేదా కూరగాయల పులావ్, పెరుగుచట్నీ అలు కుర్మ అల్పాహారం కింద విద్యార్థులకు అందచేయనున్నారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. పోషణ, హాజరుశాతం పెంపు విద్యలో ప్రగతిలో భాగంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఎంతో మంది పేద విద్యార్థులు ఉదయం వేళల్లో ఇంటి దగ్గర పరిస్థితులు అనుకూలించక బ్రేక్‌పాస్ట్ చేయకుండానే పాఠశాలలకు వస్తున్నారు. గమనించిన ముఖ్యమంత్రి కెసిఆర్ తరగతి గదుల్లో ఆకలిని నివారించేందుకు విద్యార్థుల నమోదు, హాజరుశాతాన్ని పెంచేందుకు విద్యార్థుల ఆరోగ్యం, పెరుగుదలను మెరుగుపర్చేందుకు అల్పాహారాన్ని అందిస్తున్నారు. వేడివేడి పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ఆహారం అందించడం తల్లిదండ్రులకు వంటభారం తగ్గించేందుకు ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అమలు మొబైల్ యాప్ ద్వారా అధికారులు పర్యవేక్షిస్తారు. సిఎం అల్పాహార పథకం దసరా కానుకగా ప్రవేశపెట్టడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచేందుకు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుంది.

# నెరవేరనున్న పట్టణ ప్రజల చిరకాల కోరిక

మొదటి పేజి తురువాయి..







తెలంగాణ రాష్ట్రంలో సీయం కేసీఆర్ విద్యా, వైద్య రంగాలతో అన్ని రంగాలపై ప్రత్యేక దృష్టి సారించడంతోనే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆస ్పత్రిలో డయాలసిస్ సెంటర్ ప్రారంభించడం ద్వారా ఎంతో వ్యయ ప్రయాసాలతో కూడిన ఖరీదైన వైద్యాన్ని కోరుట్లలోనే ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇప్పటికే ప్రభుత్వ ఆస్పత్రిలో రోజు వారీగా 2వందలకు పైగా ఓపీ పెషెంట్స్ వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ ఆస్పత్రి ప్రారంభం కాగానే మరో 5వందల వరకు రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలు అందించే అవకాశం కల్పిస్తామన్నారు.

**ఆస్పత్రి సందర్శించిన లోకల్ బాడీస్ కలెక్టర్ దివాకర్ణ ...**

శుక్రవారం మంత్రి హరీష్‌రావుచే ప్రారంభించనున్న వంద పడకల ఆస ్పత్రిని జిల్లా లోకల్ బాడీస్ కలెక్టర్ దివాకర్ణ ఆస్పత్రిని సందర్శించారు. ఆస ్పత్రిలోని అన్ని విభాగాలు తిరిగి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డెలవరీ అయిన మహిళలతో మాట్లాడి సౌకర్యాలు, వైద ్య సేవల గురించి అడిగారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ ్బందులు లేకుండా చూడాలని, రోగుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. వైద్యం కోసం వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య చికిత్సలందిచాలని, వైద్యులు ఎళ్ల వేళాల అందుబాటులో ఉండాలన్నారు. అనంతరం హరీష్‌రావు పాల్గొనే సభ ప్రాంగణాన్ని, మంత్రి హరీష్‌రావు వచ్చే ఎలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించి పలు సూచనలిచ్చారు. ఆయన వెంట ఎస్ఈ సత్యనారాయణ, డీఎంహెచ్ఓ శ్రీధర్ తదితరులున్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా కానుకగా రూ.711.18 కోట్ల లాభాల బోనస్

మొదటి పేజి తురువాయి..

ఈ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇటీవల ప్రకటించిన విధంగా గత ఏడాది సింగరేణి సాధించిన రూ.2222.46 కోట్ల రూపాయలలో 32శాతం లాభాల బోనస్‌ను దసరా పండుగకు వారం రోజుల ముందే చెల్లిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. సగటున ఒక్కో ఉద్యోగికి రూ.1.53లక్షల రూపాయల వరకు లాభాల బోనస్ అందనుందని తెలిపారు. తెలంగాణ రాక పూర్వకం 2013-14లో లాభాల వాటా 20శాతం ఉండగా, అలా ఇప్పటి వరకు గత ఆర్థిక సంవత్సరం ఆనగా 2022-23 సింగరేణి సంస్థ సాధించిన నికర లాభాలు 2222 కోట్ల రూపాయలలో 32శాతం ఆనగా 711.18 కోట్లను లాభాల బోనస్‌గా కార్మికులకు చెల్లించాలని ఇటీవలే ఆదేశించారు. గత ఆర్థిక సంవత్సరంలో విధులు నిర్వహించిన 46,326 మంది సింగరేణి ఉద్యోగులకు 32శాతం వాటాగా కేటాయించిన రూ.711.18 కోట్ల రూపాయలను వారు పని చేస్తున్నట్లు గని, శాఖ ఆధారంగా లాభాల బోనస్‌ను లెక్కించి చెల్లించనున్నారు. ప్రధానంగా ఎక్కువ హాజరు ఉన్న వారికి ఎక్కువ మొత్తంలో లాభాల బోనస్ దక్కనుంది. భూ గర్భ గని ఉద్యోగులకు రోజుకు 749.58 రూపాయల చొప్పున వారు పని చేసిన మొత్తం దినాలకు లెక్క గట్టి లాభాల బోనస్ చెల్లిస్తారు. ఓపెన్ కాస్టు గనులు, ఇతర సర్ఫేస్ శాఖల్లో పని చేసే వారికి రూ.627.41 చొప్పున చెల్లిస్తారు. వీరు కాక మిగిలిన విభాగాలు, శాఖల్లో పని చేసే వారికి రోజు కు రూ.578. 69ల చొప్పున వారు పని చేసిన దినాలకు లెక్క కట్టి బోనస్ చెల్లిస్తారు. మొత్తం మీద చూస్తే సగటును ఒక్కో కార్మికునికి రూ.1,53,516 రూపాయల వరకు లాభాల బోనస్ పొందే అవకాశం ఉంది.



# అభివృద్ధే కాదు ఆధ్యాత్మికతలో ముందుండాలి

- ఇస్కాన్ వారిచే 20కోట్లతో శ్రీ కృష్ణుడి గొప్ప క్షేత్ర నిర్మాణం
- ఈనెల 7న తెలంగాణ చౌక్ నుండి కృష్ణ ఆయలం వరకు భారీ శోభాయాత్ర
- రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్



**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్‌ని ఓవైపు పర్యాటకంగా అభివృద్ధి చేస్తూనే, ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం హరే రామ హరే కృష్ణ, ఇస్కాన్ ప్రతినిధులతో మంత్రి గంగుల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కరీంనగరానికి ఓ వైపు టీటీడీ శ్రీవారి ఆలయం, మరోవైపు ఇస్కాన్ ఆలయంతో నగరం ఆధ్యాత్మిక కేంద్రంగా వెల్లివిరియనున్నాయన్నారు. ఇస్కాన్ ఆలయ నిర్మాణం కోసం సీఎం కేసీఆర్ 3 ఎకరాల స్థలాన్ని కెటాయించారని, ఇస్కాన్ వారిచే 20 కోట్లతో ఆలయ పనులను త్వరలోనే ప్రారంభించుకోనున్నామన్నారు. ఆలయ నిర్మాణం గురించి ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు ఈనెల 7వ తేదీన శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ చౌక్ నుండి ఆలయాన్ని నిర్మించే ప్రతిపాదిత స్థలం వరకు హరే రామ హరే కృష్ణ ఆధ్వర్యంలో రాధ గోవిందుడి శోభాయాత్రను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమలో విదేశీయులు, యాదవులతో పాటు కృష్ణుడి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారని, నగర వాసులు సైతం పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, హరే రామ హరే కృష్ణప్రతినిధులు నరహరి స్వామి, బుర్ర మధుసూదన్ రెడ్డి, రాజేందర్ రెడ్డి, నరేష్ రెడ్డి, రాజ భాస్కర్ రెడ్డి, రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

మొదటి పేజి తురువాయి..



ధర్మపురి నియోజకవర్గ కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో కోట్లాది రూపాయల విలువచేసే అభివృద్ధి పనులు గురువారం ఆయన ప్రారంభించారు. మండలంలోని రాయపట్నం గ్రామంలో రూ.39 లక్షల వ్యయంతో నిర్మించిన 500 మెట్రిక్ టన్నుల సామార్థ్యం గల గోదాంను ప్రారంభించారు. అలాగే మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణం, ఎస్సీ కుల సంఘ భవనం, కోపరేటివ్ భవనం తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. ధర్మపురిలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించిన శారద మహిళా మండలి భవనాన్ని ప్రారంభించారు. అలాగే ధర్మపురి శివారులో గల కమలాపూర్ వెళ్లే దారిలో నిర్మించిన 20 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు పంపిణీ చేశారు. అనంతరం కోట్లాది రూపాయలతో నిర్మించిన సిసిరోడ్లు ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మండలంలోని దమ్మన్నపేట గ్రామంలో కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతం పూర్తిగా వివక్షకు గురైందని ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని విభాగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తమ్మ, జెడ్పిటిసి సభ్యురాలు బత్తిని అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, ఆయా గ్రామాల సర్పంచులు, బారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వలన 2వ సారి గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రద్దుతో నిరుద్యోగుల జీవితాలను మరోసారి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డుకీడ్చిందని ఎబివిపి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను గురువారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద దహనం దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిందని, ఈ ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రెండవసారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖరికి నిదర్శనమని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి పేపర్ లీకేజీకి, గ్రూప్ వన్ పరీక్ష రద్దుకు ముఖ్యమంత్రి కెసిఆర్ నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వేల్పుల నాగ చంద్ర, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్, ఎస్ఎఫ్‌డి జిల్లా కన్వీనర్ విష్ణు భక్తుల రిషీ, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయి తేజ, పెద్దపల్లి నగర కార్యదర్శి యతిరాజ్ అజయ్, జోనల్ ఇన్‌ఛార్జిలు అరవింద్, రాకేష్, శ్రీనివాస్, ఆదిత్య, వంశీ, వివేక్, జితేందర్, నరేష్, అజయ్ తదితరులున్నారు.

# సర్వాంగసుందరంగా పెద్దపల్లి మున్సిపాలిటీని తీర్చిదిద్దుతున్నాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి**

**- 5.81కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ మమతా రెడ్డి అన్నారు. గురువారం పెద్దపల్లిలోని 2, 23, 28, 30, 12, 33 వార్డుల్లో ఎస్‌డిఎఫ్, మున్సిపల్ జనరల్ ఫండ్, టియుఎఫ్ఐడిసి, 14 ఎఫ్ఎస్‌సి నిధుల ద్వారా 5,81,28,000 రూపాయల పనులకు ఆమె ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి పట్టణం అభివృద్ధి పథంలో నడుస్తుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి, పెద్దపల్లిని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని అన్నారు.



కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఆకుల వెంకటేష్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ శివ ప్రసాద్, ఏఈ సతీష్, మున్సిపల్ సిబ్బంది, వార్డు ప్రజలున్నారు.

# కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు గ్రామస్థుల ఆత్మీయ సన్మానం

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలం చిన్న ముల్కనూర్ గ్రామం నుండి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కాబడిన ముగ్గురు అభ్యర్థులను గ్రామస్థులు గురువారం రోజున ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం చేసి అభినందించారు. మండలంలోని ఒకే గ్రామం నుండి ముగ్గురు అభ్యర్థులు, ఒకే కుంటుంబం నుండి ఇద్దరు స్వంత అన్నదమ్ములు నారాయణపురం అజేయ్, నారాయణపురం నరేష్‌లు, బరిగెల అఖిల కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కావడం తమ గ్రామానికి గర్వంగా ఉందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఎంపిక కాబడిన అభ్యర్థులతో బాటు వారి తల్లిదండ్రులను కూడా ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెసరి రాజేశం, బరిగెల సదానందం, బుర్ర తిరుపతి, పూదరి వేణు గోపాల్, అనగోని ఆంజనేయులు, చిలివేరి వెంకటేష్, హమీద్, కయ్యం శ్రీనివాస్, బరిగెల మధు, కన్నోజు సతీష్, చిలివేరి శ్రీనివాస్, రంగు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో దాదాపుగా పదిహేను మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక అయినట్లు తెలుస్తోంది.

# యువకులు క్రీడల్లో రాణించాలి

**- ఎంపిపి రేణుకా దేవి**

ఓదెల, ప్రభాత వార్త:

యువకులు క్రీడల్లో రాణించాలని ఎంపిపి రేణుకా దేవి పేర్కొన్నారు. ఓదెల మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో మండలంలోని 22 గ్రామపంచాయతీలకు స్పోర్ట్స్ కిట్లు ఎంపిపి రేణుకా దేవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... సిఎం కేసీఆర్ గ్రామగ్రామాన యువకుల కొరకు క్రీడా ప్రాంగణంలో సౌకర్య కల్పనలో భాగంగా క్రీడాకారుల కొరకు ప్రతి గ్రామపంచాయతీకి ఒక స్పోర్ట్స్ కిట్టును పంపిణీ చేశామని, ఈ స్పోర్ట్స్ కిట్టును విద్యార్థులు, యువకులు వినియోగించుకోవాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక పటుత్వం, స్నేహ భావం మంచి వాతావరణంతో పాటు నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో జి. సత్తయ్య, ఎంపిఓ వాజీద్, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ సాహెబజ్జుఖాన్, సూపరింటెండెంట్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ వెంకట చారి, జూనియర్ అసిస్టెంట్ సతీష్, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్, గుగులోతు వస్రం నాయక్, కల్లెపల్లి రవి కుమార్, గోవిందుల ఎల్లస్వామి, పోతుగంటి రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# భారీ బైక్ ర్యాలీ నిర్వహించిన ఎమ్మెల్యే

సైదాపూర్, ప్రభాత వార్త:

సైదాపూర్ మండలంలోని ఎలబోతారం గ్రామం నుండి టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికి సుమారు 1000 మందితో బైక్ ర్యాలీ నిర్వహించి సైదాపూర్ కు చేరుకున్నారు. సైదాపూర్ మండల కేంద్రంలో పెట్రోల్ వంపు ఎదురుగా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే సతీష్ కుమార్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కేసీఆర్ నాయకత్వంలో గడపగడపకు, ఇంటింటికి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. రాయికల్ తండాలో నూతన గ్రామపంచాయతీ భవనం కోసం, ఎస్టీ కమ్యూనిటీ హాల్ కోసం శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అలాగే వెంకటేశ్వరపల్లి గ్రామంలో గ్రామ మహిళలు కోలాటాలతో మంగళహారతులతో తరలివచ్చి ఘన స్వాగతం పలికారు. ర్యాలీగా తరలి వెళ్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ పేరాల గోపాల రావు, ఎంపిపి సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్లు బిల్లా వెంకట్ రెడ్డి,కొత్త తిరుపతి రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కొండ గణేష్, సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి మ్యాకల శిరీష, ముకుంద రెడ్డి, సర్పంచులు కొత్త రాజిరెడ్డి, ఆవునూరి పాపయ్య, బొడిగ పద్మజ కొమురయ్య, మాజీ సర్పంచ్ చంద్రయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సోమారపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి గెలుపుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి

ఓదెల, ప్రభాత వార్త:

ప్రభాస్ యోజన కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల కేంద్రంలో పదాధికారులు, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు ఇతర సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల ప్రభాస్ యోజన ఇంచార్జి క్యాతం వెంకటరమణ పాల్గొని బూత్ అధ్యక్షులను శక్తి కేంద్రం ఇంచార్జీలతో రానున్న ఎలక్షన్ లో బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించే విధంగా ప్రతి కార్యకర్త అలాగే నాయకులు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల అధ్యక్షులు కొలనూర్ ఎంపిటిసి కారెంగుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి తీర్థాల కుమారస్వామి, మండల వైస్ ప్రెసిడెంట్ ఎంబడి మల్లేష్, భూషణవేని సత్యనారాయణ, రామినేని రాజేంద్రప్రసాద్, మెరుగు సారంగం, శాతల్ల కుమార్, దాత రాకేష్, వంగరి చందు, బుద్దే స్వామి, పైడిపల్లి రమేష్, రామినేని శివ, గొర్ల సాయి, క్యాతం సాయి, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరికి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ ఇద్దరు నంది వెంకటేష్, చలిమడుగు నాగిరెడ్డిలకు జైలు శిక్ష పడింది. ఈమేరకు గురువారం వారిని గోదావరిఖని సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్ దుర్గ వెంకటేష్ ముందు హాజరు పరిచినట్లు సిఐ తెలిపారు. రెండవ సారి మద్యం తాగి వాహనం పడటమే కాకుండా, అతిగా సేవించి పట్టుబడ్డందుకు గాను నంది వెంకటేష్‌కు 5 రోజులు, చలిమడుగు నాగిరెడ్డికి 03 రోజుల జైలు శిక్ష విధించడం జరిగిందని రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# 'డెంగ్యూ' తో యువకుడి మృతి

మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :



మండలంలోని వెల్లుల్ల గ్రామానికి చెందిన పుల్ల రాజగౌడ్(32) అనే యువకుడు డెంగ్యూ జ్వరంతో గురువారం మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...గత కొన్ని రోజుల నుండి జ్వరంతో బాధపడుతున్న పుల్ల రాజగౌడ్ గ్రామంలోని ఆర్ఎంపి డాక్టర్ సలహాతో మందులు వాడుతున్నాడు. గురువారం రాజగౌడ్ ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో మెట్‌పల్లిలోని ఓ ప్రేవేట్ ఆసుపత్రిలో చేరగా వైద్యుడు పరిశీలించి మెరుగైన చికిత్స కోసం నిజామాబాద్ తీసుకెళ్లాలని సూచించాడు. వైద్యుల సలహా మేరకు నిజామాబాద్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్న సమయంలో అస్వస్థతకు గురై మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడు రాజగౌడ్‌కు భార్య, ఒక్క కొడుకు, కూతురు ఉన్నారు. కాగా పుల్ల రాజగౌడ్ మృతితో కుటుంబ సభ్యుల రోదనలు పలువురిని కంటతడి పెట్టించాయి.

# తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షునిగా తిరుపతి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ డిస్ట్రిక్ట్ ఫోరం జగిత్యాల జిల్లా అధ్యక్షునిగా బట్టు తిరుపతి నియమించినట్లు టీఎన్జీవోస్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బోగ శశిధర్ తెలిపారు. అసోసియేట్ అధ్యక్షునిగా గంగాధర్, ఉపాధ్యక్షులుగా ఉమాదేవి, వెంకటి, దేవేందర్, కార్యదర్శిగా మారుతి, జాయింట్ సెక్రటరీలుగా అక్రమ్, శ్రీధర్, రజాక్, కోశాధికారిగా సంతోష్, ఆఫీస్ కార్యదర్శిగా రాజ్‌కుమార్, క్రీడల కార్యదర్శిగా సోహెల్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా సంధ్య, ప్రచార కార్యదర్శిగా ఇమ్రాన్, కార్యవర్గ సభ్యులుగా ప్రసాద్, గోవింద్, అశోక్, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌లు నియమితు లయ్యారు. అనంతరం నియామకపత్రాలు అందజేశారు.



# కానిస్టేబుల్‌గా ఎంపికైన యువకులకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:

చొప్పదండి పట్టణంలోని 3వ వార్డులో కానిస్టేబుల్‌గా ఎంపికైన నలుగురు యువకులను వార్డు కౌన్సిలర్ మహేశుని సంధ్య మల్లేశంలు ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కచ్చు తిరుపతి, ఎముండ్ల రాజశేఖర్, చిల్ల సునీల్‌కుమార్, అలువాల రాజ్‌కుమార్‌లు రాష్ట్ర పోలీస్‌శాఖ ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాలలో వీరి విజయం సాధించగా వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తమ వార్డు పరిధిలో 4గురు అభ్యర్థులు పోలీస్‌శాఖకు ఎంపిక కావడం గర్వంగా ఉందని అన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు యువతి యువకులు ఉద్యోగ సాధనలో విజయం సాధించాలని సూచించారు.

# కోరుట్ల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందాం

**ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

కోరుట్ల, ప్రభాతవార్త



కోరుట్ల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామని, రాష్ట్ర ప్రభుత్వం నుండి అత్యధిక నిధులు తెచ్చి కోరుట్ల పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుకుందామని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలో టీయూఎఫ్ఐడీసీ నిధులు రూ. 15కోట్లతో పట్టణంలోని 33వార్డుల్లో సీసీ రోడ్లు, మురికి కాల్వలు, మౌళిక సదుపాయాల కల్పనకు శంఖుస్థాపన గురువారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలో అన్ని కుల సంఘాల అభివృద్ధికి, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నామన్నారు. ఇటీవల జరిగిన మిషన్ భగీరథ పనుల్లో కొన్ని రోడ్లు డ్యామేజ్ కాగా ఇట్టి నిధులతో కొత్త రోడ్లు, మురికి కాల్వల నిర్మాణం చేపట్టుకోవాలన్నారు. వార్డుకు సుమారు 30లక్షల నుండి 40లక్షల వరకు నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. మంత్రి కేటీఆర్ కృషితో రూ. 15కోట్ల నిధులు మంజూర య్యాయని, నిధులు మంజూరికి కృషి చేస్తున్న మంత్రి కేటీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, ఎంపీపీ తోట నారాయణ, వైస్ ఎంపీపీ చీటి స్వరూప, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావ్‌లతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, పజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా

**బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహరావు**

కథలాపూర్, ప్రభాతవార్త



రాబోయే ఎన్నికల్లో వేములవాడ ఎమ్మెల్యేగా గెలిపిస్తే వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని వేములవాడ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహరావు అన్నారు. మండలంలోని చింతకుంట గ్రామంలో చల్మెడ ఆనంద్‌రావు వైద్య, విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15రోజుల నుండి చింతకుంట గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించామని, బీపీ, షుగర్ వ్యాధి ఉన్న వారిని గుర్తించి మందులు అందజేశామన్నారు. గ్రామస్థులకు ఎవరికైనా ఎంఆర్ఐ, సీటీ స్కాన్, ఆపరేషన్ అవసరం ఉన్నవారికి ఉచితంగా అందిస్తామన్నారు. రాజకీయంగా ప్రజలు సేవ చేసే అవకాశం సీయం కేసీఆర్ కల్పించారన్నారు. మండలంలోని సూరెమ్మ ప్రాజెక్ట్ నిర్మాణం పనులకు తీసుకువచ్చి పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మెన్ లోక బాపురెడ్డి, జడ్పీటీసీ నాగం భూమయ్య, ఎంపీపీ జవ్వాజి రేవతిగణేష్, రైతు సంఘం మండలాధ్యక్షుడు గడ్డం భూమారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎంజి.రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు బొడ్డు బాలు నాయకులు నాగేశ్వర్‌రావు, రవీందర్, వెంకటేశ్వర్‌రావు, గంగాధర్, జనార్ధన్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీధర్, మోహన్, కిరణ్, మహిళా నాయకురాలు స్వప్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మెన్‌లు, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంప్

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని సిరికొండ గ్రామంలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. గ్రామంలోని 108మందికి షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. దీర్ఘకాలిక సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉంచాలని సూచించారు. ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాండ్ల వీణస్వామి, కథలాపూర్ ఆస్పత్రి మెడికల్ ఆఫీసర్ సిందూజ, సీహెచ్‌ఓ సుగుణ, పీహెచ్ఎన్ లూసీ, హెల్త్ సూపర్‌వైజర్ భూషణ్, ఆయుర్వేద డాక్టర్ రజిత, పార్మాసిస్ట్ శ్రీనివాస్, ఎఎన్ఎం గంగ, విజయలక్ష్మీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే

కోరుట్ల, ప్రభాతవార్త



గత ఐదు సంవత్సరాల క్రితం ఎన్నికల్లో గెలిపిస్తే పట్టణంలో వంద పడకల ఆస్పత్రి నిర్మాణం చేస్తామని చెప్పిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ఎన్నికల్లో గెలిచి నేటికి కూడా నిర్మాణం పూర్తి చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక వంద పడకల ఆస్పత్రి వద్ద ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి పూర్తి కాని ఆసుపత్రిని ప్రారంభించడానికి మంత్రి హరీష్‌రావు రావడం విడ్డూరమన్నారు. కోరుట్ల ప్రజలను మోసం చేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావును, మంత్రి హరీష్‌రావును ప్రజలు నిలదీయాలన్నారు. వైద్య కోసం ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులకై ప్రజలు లక్షలో ఖర్చు చేయాలిసిన దౌర్భాగ్యం కోరుట్ల నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల ఏర్పడిందన్నారు. పట్టణంలో నిర్మాణం పూర్తి కాకుండా ప్రారంభం చేయాలని అనుకున్న కార్యక్రమాన్ని రద్దు చేసి పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యాక, సిబ్బంది నియామకం చేశాక ఆసుపత్రిని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు తిరుమల గంగాధర్‌గౌడ్, ఎంఎ. నయీం, పెరుమాండ్ల సత్యనారాయణ, ఏలేటి మహిపాల్‌రెడ్డి, ముక్కెర రాజేష్, రిజ్వాన్, శశి, సోహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు కేసీఆర్ బతుకమ్మ కానుక

**-జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట, ప్రభాతవార్త



తెలంగాణ ఆడపడుచులకు సీఎం కేసీఆర్ బతుకమ్మ కానుకగా చీరలను అందజేశారని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ అన్నారు. గురువారం కోనరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బతుకమ్మ చీరలు, వికలాంగులకు స్కూటీలు, న్యూట్రీషియన్ కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సబ్బండ వర్గాల అభివృద్ధియే ధ్యేయంగా పని చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకం అందిస్తున్న మహానాయకుడు కేసీఆర్ అన్నారు. తెలంగాణలో ఆడపచులకు అతిపెద్ద పండుగా బతుకమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ బండనర్సయ్యయాదవ్, ప్యాక్స్ చైర్మన్ సంకినేని రామ్మోహన్‌రావు, సర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపుపర్శరాములు, సర్పంచ్‌లు రేఖ, సంతోష్, భారతి, ఎంపీటీసీ చారీ, ఎంపీడీవో రామకృష్ణ, సీడీపీవో ఎల్లయ్య, ఎంపీవో రాజు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త

## బతుకమ్మ చీరల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణ కార్యక్రమాన్ని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కోసం ఆడిబిడ్డల కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి సంవత్సరం బతుకమ్మ చీరలు అందిస్తు మహిళల ఆత్మగౌరవానికి పాటుపడుతున్నారన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు సంబంధించి స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, కమీషనర్ టి.రాజేశ్వర్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, మున్సిపల్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు, మహిళలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల సంబురాలు

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్ల డిమాండ్లను నెరవేరుస్తూ నిర్ణయం తీసుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబురాలు నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్‌కట్ చేసిన అంగన్‌వాడీ అసోసియేషన్ అధ్యక్షురాలు సాయిఈశ్వరి మాట్లాడుతూ అంగన్‌వాడీలు చేసిన సమ్మెకు ప్రభుత్వం దిగివచ్చి రెండు సార్లు చర్చలు జరిపి, పీఆర్సీ వేయటం , ప్రభుత్వం ఉద్యోగులతో సమానంగా 5శాతం ఐఆర్ వర్తింపజేస్తామని, పీఆర్‌సీ ఫైనల్ చేసినపుడు వేతనాలు పెంచుతామన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ టీచర్స్‌కు రూ. 2లక్షలు, హెల్పర్స్‌కు రూ. 1లక్ష పెంచుతామని హామి ఇచ్చారని, ఆసరా పెన్షన్ వర్తింపజేస్తామన్నారు. రూ. 2లక్షల ప్రమాద బీమా సౌకర్యం, మట్టి ఖర్చులు, ప్రతి నెల 14న వేతనాలు, సమ్మె కాలంకు వేతనాలు వంటి మరెన్నో డిమాండ్లను ప్రభుత్వం నెరవేస్తుందని హామి ఇచ్చారని, వారు ఇచ్చిన హామి మేరకు విధుల్లో కొనసాగుతామన్నారు. డిమాండ్ల సాధనకు కృషి చేసిన ప్రభుత్వానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు టేకుమల్ల సమ్మయ్య, కార్యదర్శి నాడూరి కరుణకుమారీలతో పాటూ అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీడీ కార్మికులందరికీ జీవనభృతి ఇవ్వాలి

కోరుట్ల, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని బీడీ కార్మికులందరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి ఇవ్వాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మిద్దే నరేందర్‌రెడ్డి అన్నారు. యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కోరుట్ల పట్టణంలో ర్యాలీ నిర్వహించి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీడీ పరిశ్రమలో సుమారు లక్ష మంది కార్మికులున్నారని, ఇతర కార్మికుల వేతనాలకంటే అతి తక్కువగా బీడీ కార్మికులకు వేతనాలున్నాయన్నారు. జీవన భృతి రానీ కార్మికులందరికీ నెలసరి ఉద్యోగులకు, టేకేదార్లకు, బీడీ ప్యాకింగ్ కార్మికులందరికీ ఎలాంటి షరతులు, ఆంక్షలు లేకుండా జీవన భృతి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆరెల్లి భీమయ్య, జుపాక శ్రీనివాస్, గుమ్మడి వెంకన్న, రాజేశ్వర్, ముత్తన్న, సత్య, జిందం సత్యం, ఆరెల్లి భీమయ్యలతో పాటూ బీడీ కార్మికులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం గ్యారంటీ

**జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 గ్యారంటీ స్కీమ్‌లతో తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రావడం గ్యారంటీ అని జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేంధర్‌రెడ్డి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోనిన ఇందిరా భవన్‌లో తెలంగాణ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షురాలు మొగిలి సునీతారావు ఆదేశాల మేరకు గురువారం మహిళా కాంగ్రెస్ బాధ్యులు, సభ్యులకు కాంగ్రెస్ గ్యారంటీ స్కీమ్‌లపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా స్కీమ్‌ల పోస్టర్లను ఆవిష్కరించారు.అనంతరం విజయలక్ష్మి మాట్లాడుతూ కేంద్రం,రాష్ట్ర ప్రభుత్వాలు దొబ్బులాడుతూ ప్రజలను మోసంచేసి,రాజకీయ లబ్ధిపొందే కుట్రకు తెరలేపాయన్నారు. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రానీయకుండా చూడడమే లక్ష్యంగా బిజెపి,బిఆర్ఎస్ చేస్తున్న కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.ఈ రాష్ట్రానికి కాంగ్రెస్ పాలనే శ్రీరామ రక్షా అని,కాంగ్రెస్‌తోనే ప్రజల జీవితాల్లో వెలుగులు నిండుతాయన్నారు.రాష్ట్రం తెచ్చిన బిఆర్ఎస్‌కి రెండు సార్లు అవకాశం కల్పిస్తే, మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని,మరోసారి అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అమ్మిన ఆశ్చర్య పోవాల్సి న అవసరం లేదన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్‌ను ఒకసారి ఆశీర్వదించాలని విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ఆకాంక్షలతో పాటు,ప్రజా సంక్షేమం దృష్టిలో ఉంచుకొని శ్రీమతి సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలను ప్రకటించి అధికారంలోకి రాగానే అమలు చేసేందుకు సిద్దంగా ఉందన్నారు.ఈ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి జిల్లాలో కాంగ్రెస్ గెలుపు,రాష్ట్రంలో పార్టీని అధికారంలోకి తీసుకవచ్చేందుకు కాంగ్రెస్ శ్రేణులు సంసిద్దులు కావాలని,ప్రదానంగా మహిళా లోకాన్ని చైతన్య పరిచేందుకు మహిళా కాంగ్రెస్ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మహిళా కాంగ్రెస్ బాధ్యులు గోపిమాధవి,భూక్య సరళ,సంధ్య,రమ్య,సహేరా అంజుమ్,మమత, సరిత,లావణ్య,రూప.సౌజన్య,వినూత్నరెడ్డి తదితరులున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**అధికారులు ప్రతిరోజు పరిశీలించాలి**
**జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం చల్‌గల్‌లో వ్యవసాయ మార్కెట్‌లో రూ.1.70 కోట్లతో అంతర్గత సిసిరోడ్లు,సిసి కల్లాల ఏర్పాటుకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పిచైర్‌పర్సన్ దావ వసంత సురేష్,మాట్లాడుతూ వ్యవసాయాన్ని దండగ నుండి పండుగలగా మార్చిన ఘనత కెసిఆర్‌దేన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రైతుల జీవన విధానంలో మార్పు వచ్చిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడా ఒక ఎకరం కూడా ఎండి పోలేదని అన్నారు.రైతుల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేశారని,నియోజకవర్గంలో గతంలో 23 వేల ఎకరాల్లో పంటు సాగు చేస్తే నేడు 66 ఎకరాల్లో పంట సాగు చేస్తున్నారని అన్నారు.కర్ణాటక, తమిళనాడు నుండి బియ్యం కావాలని తెలంగాణని కోరుతున్నారన్నారు.కేంద్రం వద్ద కొనుగోలులో అనేక ఇబ్బందులు పెట్టినా తెలంగాణలో ప్రతి గింజా కొన్నామని అన్నారు.24 వేల కోట్ల రుణమాఫీ చేసిన ఘనత కెసిఆర్‌దేనన్నారు. దేశంలో ఎక్కడా రెండు సార్లు రుణమాఫీ చేయలేదని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు,మిషన్ కాకతీయతో భూగర్భ జలాలు పెరిగి పచ్చదనంతో పల్లెలు కళకళ లాడుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ నక్కల రాధ రవీందర్‌రెడ్డి,ఎంపిపి రాజేంద్రప్రసాద్,పాక్స్ చైర్మన్‌లు సందీప్‌రావు,మహిపాల్‌రెడ్డి,ఎఎంసి వైస్‌చైర్మన్ ఆసిఫ్,డిఎం ప్రకాష్,సెక్రెటరీ రాజశేఖర్,సర్పంచ్ గంగనర్సు రాజన్న,ఉపసర్పంచ్ పద్మతిరుపతి,గ్రామశాఖ అధ్యక్షులు పూదరి శ్రీనివాస్,ఎఎంసి డైరెక్టర్లు నరేష్,రాజేష్, ఆనంద్‌రావు,సురేష్,గర్వందుల గంగన్న,దమ్మ రాజిరెడ్డి,కొలగాని లచ్చన్న,శారద, దయాల మల్లారెడ్డి,పులిశెట్టి శ్రీనివాస్, గంగాధర్, రావ కొండ విజయ్,నాయకులు సత్యం, పోచ మల్లగౌడ్, సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



# పిఆర్సీని స్వాగతిస్తున్నాం

**-రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**



రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సీ ని తెలంగాణ రాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల జిల్లా పక్షాన స్వాగతిస్తున్నామని ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఎల్లా గంగరాజం అన్నారు.గురువారం జిల్లా పెన్షనర్ భవనంలో జిల్లాలోని 8 శాఖల అధ్యక్ష,కార్యదర్శులతో సమావేశం నిర్వహించి పలు తీర్మానాలను చేశా రు.ఈ సందర్భంగా గంగరాజం మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పిఆర్సీ ని స్వాగతిస్తున్నామని ఐఆర్ 5 శాతం ప్రకటించడం బాధాకరమన్నారు.ఐఆర్‌ను 15 శాతం ఇవ్వాలని ఉద్యోగులు,పెన్షనర్ల హెల్త్ స్కీమ్‌ను ఉద్యోగ,ఫించన్ దారుల భాగస్వామ్యంతో కల్పించాలని కోరారు. కమ్యూటేషన్ వాల్యు ఆఫ్ పెన్షన్ పీరియడ్‌ను 15 ఏండ్ల నుండి 12 ఏండ్లకు తగ్గించాలని కోరారు.398 రూపాయల వేతనంపై పనిచేసిన ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ మంజూరి చేయాలని గంగరాజం కోరారు.ఈ కుబేర్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను మంజూరు చేయాలని మూడు డిఎలను వెంటనే ప్రకటించాలని గంగరాజాం కోరారు.ఈ డిమాండ్లు నెరవేరని తరుణంలో పెద్దఎత్తున ఉద్యమిస్తామని గంగరాజాం హెచ్చరించారు.ఈ సమావేశంలో ఆ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరభూజ రవీందర్,కోశాధికారి మల్లికార్జున్‌తోపాటు కార్యవర్గ సభ్యులు ఎనిమిది శాఖల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# మహిళ పక్షపాతి సిఎం కెసిఆర్

**ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం ఆడపడుచులకు అందించే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల అర్బన్ మండల మోతె గ్రామంలో ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను పంపిణీచేసి, కెసిఆర్ స్పోర్ట్స్ కిట్స్‌ను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్.అనంతరం నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సంపద పెంచి పేదలకు పంచే ఉద్దేశ్యంతో కెసిఆర్ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.23 లక్షలతో మోతె చెరువు దగ్గర సుందరీకరణ పనులు,గ్రామంలో 100 మందికి పైగా కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.23 వేల ఎకరాల నుండి 63 వేల ఎకరాలకు సాగు విస్తీర్ణం పెరిగింది.మోతె గ్రామంలో నూతనంగా 169 స్తంభాలు 8 ట్రాన్స్ ఫార్మర్స్‌లు ఏర్పాటు చేసుకు న్నామని, విద్య, వైద్యం,క్రీడలు, విద్యుత్, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ,మహిళల పేరు మీదా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి మహేష్,సర్పంచ్ స్వప్న రాజేశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి రాజశేఖర్‌రెడ్డి,ఉపసర్పంచ్ వెంకటేష్,రైతు బంధు సమితి మండల కన్వీనర్ జుంబర్తి శంకర్,సర్పంచులు గంగాధర్, లక్ష్మణ్‌రావు, ప్రభాకర్,ఎంపిడివో శైలజ రాణి, ఎపిఎం గంగాధర్,మండల యూత్ అధ్యక్షులు శేఖర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ముత్తు,మాజీ సర్పంచ్ రౌతు గంగాధర్,ఉపసర్పంచ్ మహేష్, బొడ్డు బుచ్చన్న, పిట్ట గంగాధర్, గంగమల్లయ్య, గ్రామ అధ్యక్షులు చంద్రమౌళి,యూత్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, శంకర్,రవి,మల్లేశం, భూమయ్య, రాజేంధర్‌రెడ్డి,పద్మ,తదితరులు పాల్గొన్నారు.




## జగిత్యాల వార్త



# టమాటాలో గణపతి రూపం

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**



తాటిపల్లి గ్రామంలోని బోనగిరి సురేష్ టమాట తోటలో గణపతి ఆకారంలో టమాట లభ్యం అయినది. గణపతి నిమజ్జనం అయి వారం రోజుల అయిన తర్వాత ఇలా లభించడం మాకు చాలా ఆనందంగా ఉంది అని సురేష్ పేర్కొన్నాడు.ఇలా లభించిన తరువాత గణపతికి పూజులు చేయడం జరిగింది.కాగా ఈ గణపతి రూపాన్ని కాలనీవాసులు తిలకించి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# జిల్లా కురుమ సంఘం ఎన్నికలు జరపండి

**జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్**

**జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కురుమ సంఘం రెండేళ్ల పదవికాలం పూర్తయిందని తిరిగి ఎన్నికలను నిర్వహించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కచ్చు హరీష్ కోరారు.గురువారం విడుదల చేసిన ప్రకటనలో జగిత్యాల జిల్లా కురుమ సంఘం ఎన్నికలు జరిగి రెండేళ్ల పదవి కాలం పూర్తయ్యిందన్నారు.జరగబోయే ఎన్నికల్లో ఎందరో ఆశావాహులు పోటీచేయడానికి ఆసక్తితో ఉన్నారన్నారు.ప్రస్తుత జిల్లా కార్యవర్గం చేసిన అభివృద్ధిని స్ఫూర్తిగా తీసుకొని కొత్తగా ఎన్నికయ్యే జిల్లా కురుమ సంఘం నూతన కార్యవర్గం జిల్లాలోని కురుమల అభివృద్ధికి కృషిచేసే అవకాశం ఉంటుందని హరీష్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో వెంటనే జిల్లా కురుమ సంఘం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర కార్యవర్గం చొరవ తీసుకోవాలని కచ్చు హరీష్ కోరారు.

# యువత ఉద్యోగ రంగంలో రాణించి ఆదర్శంగా నిలువాలి

**- వైఎస్ ఎంపిపి మునిగాల విజయలక్ష్మి చందు**

**చొప్పదండి ప్రభాతవార్త:**



నేటి యువత ఉద్యోగ రంగంలో రాణించి సమా జంలో ఆదర్శంగా నిలువాలని మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు మునిగాల విజ యలక్ష్మి చందు అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని భూపాల పట్నం గ్రామానికి చెందిన దాడి సతీష్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడంతో ఆయనను శాలువాతో సన్మానించి మాట్లాడారు. పోటీ ప్రపంచానికి అనుకూ లంగా నేటి యువత నిర్దిష్ట ప్రణాళికతో చదివి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల కలలను నిలబెట్టాలని సూచించారు. పోలీస్ రంగం కీలకమైందని ఉద్యోగం సాధించిన దాడి సతీష్ పోలీస్‌శాఖలో నీతి నిజాయితీగా మెదిలి ఆదర్శంగా నిలువాలని కోరారు.

# విజ్ఞాన జ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

**- నవోదయ ప్రిన్సిపాల్ పి. మంగతయారు**

**చొప్పదండి ప్రభాతవార్త:**

విద్యార్థులు విజ్ఞాన జ్యోతిని సద్వినియోగం చేసుకుని వారందించే మెటీరియల్‌ను ఉపయోగించుకుని రాణించాలని జవహర్ నవోదయ విద్యాలయ ప్రిన్సిపాల్ పి. మంగతయారు సూచించారు. ఈ మేరకు విజ్ఞాన జ్యోతి కో ఆర్డినేటర్ అబ్దుల్ రహ్మాన్ ఆధ్వర్యంలో 12వ తరగతి చదువుతున్న 6గురు జవహర్ నవోదయ విద్యార్థులకు 20 మంది సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల మల్లాపూర్ విద్యార్థులకు 20 మంది రుక్మాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు, ఒక్కొక్కరికి ఎనిమిదివేల రూపాయల విలువ చేసే జెఇఇ మెయిన్, నీట్ పరీక్షల మెటీరియల్‌ను అందజేశారు. ఈకార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కోల రమేష్, మల్లాపూర్ గురుకుల పాఠశాల లైబ్రేరియన్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కార్యాలయం ఎదుట డబుల్ బెడ్‌రూమ్ లబ్దిదారుల ధర్నా

### అనర్హులను తొలగించాలని డిమాండ్

గంభీరావుపేట, ప్రభాతవార్త:



అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌ల కేటాయింపుపై లబ్దిదారులు ఆందోళనకు దిగారు. మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పంపిణీ జరిగి వారం రోజులు కావస్తున్న అధికారులు అనర్హులను తొలగించకపోవడాన్ని నిరసిస్తూ అర్హులైన పలువురు లబ్దిదారులు గురువారం గంభీరావుపేట మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యాలయం ఆవరణలో పెద్ద ఎత్తున లబ్దిదారులు బైఠాయించారు. అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ లబ్దిదారులను ఎంపిక చేసిన అధికారుల తీరుపై గగ్గోలు పెట్టారు. అర్హులను కాదని ఇండ్లున్న అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఏలా కేటాయిస్తారని ప్రశ్నించారు. వారం రోజుల లోపు అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేస్తామని చెప్పి, ఇప్పటీవరకు ఏలాంటి చర్యలు తీసుకోకపో వడంపై పలువురు లబ్దిదారులు మండిపడ్డారు. తక్షణం అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఆందోళనకు మాజీ జడ్పీటీసీ మల్లుగారి నర్సాగౌడ్, బిఎల్ఎఫ్ నాయకులు ముద్రకోళ్ల అంజనేయులు వారికి సంఘీభావం తెలిపారు. తక్షణం విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

### డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుపై సమగ్ర విచారణ

**-తహసీల్దార్ లగిశెట్టి భూపతి**

డబుల్ బెడ్‌రూం ఇండ్ల కేటాయింపుపై లబ్దిదారుల ఆందోళన అనంతరం తహసీల్దార్ లగిశెట్టి భూపతి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపుపై సమగ్ర విచారణ జరుపుతామన్నారు. అనర్హులయి ఉండి ఎవ్వరికైన డబుల్ బెడ్‌రూమ్‌లు వచ్చిన పక్షంలో వారు స్వచ్ఛందంగా డబుల్ బెడ్‌రూమ్‌లు తిరిగి అప్పగించాలని కోరారు. విచారణలో అనర్హులుగా తెలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోని కేసులు నమోదు చేస్తామన్నారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపి అర్హులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. విచారణ జరిగేంతవరకు లబ్దిదారులు ఎవ్వరూ ఆందోళన చెద్దవద్దని పేర్కొన్నారు.

# ఉపాధ్యాయులకు పదోన్నతుల తర్వాతే బదిలీలు నిర్వహించాలి

**-ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు**

మల్లాపూర్ - ప్రభాతవార్త :



స్కూల్ అసిసెంట్ క్యాడర్‌లో బదిలీ పొందిన ఉపాధ్యాయులందరిని రిలీవ్ చేయాలని పదోన్నతులతో కూడిన బదిలీలను మాత్రమే నిర్వహించాలని ఎస్సి,ఎస్టి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాజు, ప్రధాన కార్యదర్శి నీలేటి ఎల్లయ్యలు ప్రభుత్వంను కోరారు. గురువారం వారు మాట్లాడుతూ గత ఎనిమిది సం.ల నుండి పదోన్నతులు లేక అనేక మంది ఉపాధ్యాయులు నష్టపోయారాని జీవో నెంబర్ 5ప్రకారం అర్హత కల్గిన సెక్రటరి గ్రేడ్ ఉపాధ్యాయులకు, భాషా పండితులకు, వ్యాయమ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన తదుపరి మాత్రమే బదిలీలు నిర్వహించాలని అప్పుడు మాత్రమే సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. అర్హత గల గ్రేడ్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించడం ద్వారా ఆ క్యాడర్‌లో వందల సంఖ్యలో ఖాళీలు ఏర్పడతాయాని తద్వారా 317 జీవో ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయులకు కాస్తో, కూస్తో లాభం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వం పదోన్నతులు నిర్వహించకుండా కేవలం బదిలీలను మాత్రమే నిర్వహించాలనుకోవడం సరికాదని, సమస్య పరిష్కారానికి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌కి ప్రాతినిథ్యం చెసినట్లని తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుపుల గోవింద్ నాయక్, గణేష్, విజయ్, తదితరులు

# గృహలక్ష్మి పట్టాల పంపిణీపై గగ్గోలు

**-నిలిచిన బతుకమ్మ చీరల పంపిణీ**

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గృహలక్ష్మి పట్టాల పంపిణీపై పలువురు గగ్గోలు పెట్టారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గురువారం ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన అధికారులు గృహలక్ష్మి పట్టాలు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యాక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించే క్రమంలో అర్హులైన వారి పేర్లు గృహలక్ష్మి పథకంలో లేకపోవడాన్ని నిరసిస్తూ పలువురు లబ్దిదారులు ఆందోళనకు దిగారు. అన్ని అర్హతలున్న అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నో ఏళ్లుగా కిరాయి ఇండ్లలో ఉంటూ ప్రభుత్వం అందించే సహాయంతో ఇళ్లు నిర్మించుకుంటామని ఎంతో ఆశపడ్డామని అన్ని అర్హతలున్న గృహలక్ష్మి పథకం రాలేదని, అన్ని ఉన్న అనర్హులకు గృహలక్ష్మి పథకం మంజూరు చేశారని పలువురు ఆరోపించారు. అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి లబ్దిదారుల ఆందోళనకు బీజేపీ ఎంపీటీసీ రాజేందర్‌రెడ్డి, కాంగ్రెస్ ఎంపీటీసీ పర్శరాంలు వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం అర్హులను కాకుండా అనర్హులకు ఏలా కేటాయిస్తారని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు రాక, గృహలక్ష్మి పథకానికి ఎంపిక కాక పేదవారి సొంతిటి కల కలగానే మిగులుతుందన్నారు. మంత్రి కెటిఆర్ తక్షణం కల్పించుకుని అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. లబ్దిదారుల ఆందోళనతో ఏమి చేయలేని స్థితిలో అధికారులు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యాక్రమాన్ని వాయిదా చేశారు. గృహలక్ష్మి పథకం లబ్దిదారుల ఎంపికపై ఎంపీడీవో శ్రీనివాస్ స్పందిస్తు గృహలక్ష్మి పథకంలో ఎంపికయిన లబ్దిదారులపై సమగ్ర విచారణ జరిపి అనర్హులను తొలగించి అర్హులకు న్యాయం చేస్తామన్నారు.

# ఆర్ఎంపీ, పీఎంపీల నూతన కార్యవర్గం ఎన్నిక

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండల ఆర్ఎంపీ, పీఎంపీల నూతన కార్యవర్గాన్ని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ఆర్ఎంపీ, పీఎంపీల ఆధ్యక్షులుగా కూర ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా బెజగం రాంరెడ్డి, పచ్చకాంతం నవీన్‌లు ఎన్నికయ్యారు. అదేవిధంగా కార్యదర్శిగా చింత చిరంజీవి, సహయ కార్యదర్శిగా మ్యాకల పర్శరాములు, ఇప్పకాయల నరేంధర్, కోశాధికారి గన్నమనేని హన్మంతరావు, సలహదారులుగా మెండె పర్శరాములు, ఎస్‌కె శాదుల్, రాము, శ్రీనివాస్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# గంభీరావుపేట డిగ్రీ కళాశాలలో నేడు మెగా జాబ్‌మేళా

**-ప్రిన్సిపాల్ విజయలక్ష్మి**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ క్యాపస్‌లో శుక్రవారం మేగా జాబ్‌మేళా జరుగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్స్ సహకారంతో హైదరాబాద్‌తోని ప్రముఖ బహుళ జాతి కంపెనీలైన జెన్‌పాక్ట్, టెక్ మహేంద్రాలతో పాటు బిపిఓసీ కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి అర్హులైన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు వివరించారు. దీనికి అర్హతగా 2019 మరియు 2023 మధ్యలో డిగ్రీ పూర్తయిన అన్ని కోర్సుల విద్యార్థులు అర్హులని తెలిపారు. గంభీరావుపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో పాటు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకుని ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చునన్నారు. ఉదయం 10 గంటల నుండి ఇంటర్వ్యూలు ప్రారంభం కానున్నట్లు వెల్లడించారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే విద్యార్థులు 5 రెస్యూమ్స్‌తో పాటు ఒరిజినల్ మరియు జిరాక్స్ ప్రతులతో హాజరు కావల్సిందిగా కోరారు.

## మెట్‌పల్లి వార్త



# అల్వాల మల్లేశం మృతి దళిత జాతికి తీరని లోటు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన అంబేద్కర్ సంఘ నాయకులు,దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం మృతి దళిత సంఘాలకు తీరని లోని సర్పంచ్‌ల సంఘం జిల్లా అద్యక్షులు బోయిని కొంరయ్య ,పారునంది జలపతి,మాతంగి శంకర్ అన్నారు. అనారోగ్యంతో గురువారం ఆయన మృతి చెందగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు,దళిత సంఘాల, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆయన మృతదేహం వద్దనివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి మల్లేశం చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గోన్నారు.

# కానిస్టేబుల్ ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన వివిరావుపేట్ యువకులు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రకటించిన కానిస్టేబుల్ ఫలితాల్లో మండలంలోని వివిరావుపేట గ్రామానికి చెందిన నలుగురు యువకులు ఎంపికయ్యారు. ఇట్టి ఫలితాల్లో గ్రామానికి చెందిన గుగ్లావత్ అరుణ్, గుగ్లావత్ నరేంధర్, గుగ్లావత్ దేవేంధర్, గుగ్లావత్ తిరుపతిలు ఒకే సారి కానిస్టేబుల్ పరీక్షల్లో ఎంపికవ్వడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసి వారికి అభినందనలు తెలిపారు. కాగా గ్రామ యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.

# పద్యకవి వెంకట్‌కు సహస్ర కవి సమ్మేళన ప్రశంసాపత్రం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాలకు చెందిన సంస్కృతో పన్యాసకులు, ప్రముఖ పద్యకవి, మల్లినాథసూరి కళాపీఠం, ఏడుపాయల సంస్థాన్ జాతీయ కార్య నిర్వహక అధ్యక్షుడు, కవియాత్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకట్‌కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జానపద ఆకాడమీ తొలి అధ్యక్షుడు కళారత్న పొట్లూరి హరికృష్ణ సహస్ర కమి సమ్మేళన ప్రశంసాపత్రమును గురువారం పంపించారు. గత నెల సెప్టెంబర్ 9,10 తేదిలలో అంతర్జాతీయ కవి సమ్మేళనము నిర్వహించగా పద్యకవి బి.వెంకట్ తనదైన శైలిలో పద్యాలను వినిపించారు. కవిసేన, ఆర్ట్ ఫౌండేషన్, తెలుగు రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఈ కవి సమ్మేళనమును నిర్వహించగా ప్రపంచవ్యాప్తంగా వెయ్యిమందికి పైగా కవులు, కవయిత్రిలు పాల్గొన్నారు. జగిత్యాల జిల్లా నుండి వెంకట్ పాల్గొని పద్యాలను రాగయుక్తంగా వినిపించి జూమ్ సమావేశంలో పాల్గొన్న ప్రముఖులచే వెంకట్ ప్రశంసాలను అందుకున్నారు. కాగా వెంకట్ తెలుగు సాహితి సృజన, ప్రపంచ కవిత్వ మానవ వికాసం, సామాజిక ప్రకాశం, అమ్మ, భారతము, అధ్యాత్మికం, మానవీయ మూల్యాలు, నైతికవిలు, దేశభక్తి, దైవభక్తి మొదలగు ఆంశాలపై తేటగీతులతో ఆశుపద్యాలను గానం చేశారు. ఇందుకుగాను వెంకట్‌ను అభినందిస్తూ గురువారం ప్రశంసాపత్రమును అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ విద్యాసాగర్, కవులు, కళాకారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, వెంకట్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పట్టణీకరణ పేరుతో రియల్ వ్యాపారం చేస్తున్న ప్రభుత్వం

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



సిరిసిల్లలో పట్టణీకరణ పేరుతో రియల్

వ్యాపారం ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కేకే మహేందర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను వేలంగా మలిచి డబ్బులు సంపాధించాలని చూస్తుందని అన్నారు. బడుగు బలహీనర్గాల మిగులగా ఉంచి భవిషత్తులో అవసరాలకు అనుగుణంగా ఉండేవి అన్నారు. ప్రభుత్వం భూములు అమ్ముకొని రెవిన్యూ మర్చకుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో భూములను అక్రమించుకిని బిఆర్ఎస్ ప్రభుత్వం అమ్ముకుటుందని అన్నారు. పేదల భూములు గుంజుకొని కడుపు మీద కొడుతున్నారని అన్నారు. హైదరాబాద్ పట్టణంలో దోపిడి అయ్యాకా సిరిసిల్ల పట్టణంలో దోపిడికి ప్రయత్నం చేస్తుందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వేలం పాట అపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ఎస్సి సెల్ అధ్యక్షుడు అకునూరి బాలరాజు, జిల్లా చేనేత అధ్యక్షుడు గొనె ఎల్లప్ప, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజు, ఖాజ, ప్రశాంత్, వంగ మల్లేశం, కిరణ్, సాయి, శ్రీనివాస్, హమ్మద్, వెంకటేశం, గాజుల సాగర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించిన చైర్‌పర్సన్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

పట్టణంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో జరుగుతున్న చాకలి ఐలమ్మ జంక్షన్ అభివృద్ధి పనులు విగ్రహా ఏర్పాటు పనులను గురువారం మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ పరిశీలించారు. ఈ సందర్భంగా జంక్షన్ సుందరీ కరణ పనులను నాణ్యతో పూర్తి చేయాలని అన్నారు. తెలంగాణ ప్రాంత వీరుల మేధావుల యొక్క కీర్తి భావితరాలకు చాటి చెప్పేలా కొండ లక్ష్మణ్ బాపూజి, సర్దార్ సార్వాయి పాపన్న విగ్రహం మహారాజ్ విగ్రహాలు నూతనంగా ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. తెలంగాణ వీరవనిత స్ఫూర్తిదాయకులైన చాకలి ఐలమ్మ విగ్రహం పోలీస్ స్టేషన్ సమీపంలో సుందరంగా అభివృద్ధి పరుచుకోవడం జరుగుతందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, దుండు



శ్రీనివాస్, రజక సంఘం నాయకులు మల్లేశం, సుంకపక మనోజ్, మునీర్, విక్రమ్ పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**-ఏబివిపి జిల్లా కన్వీనర్ నాగరాజు**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



నిరుద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని

ఏబివిపి జిల్ల కన్వీనర్ నాగరాజు డిమాండ్ చేశారు. గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్యం అని అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ దిష్టిబొమ్మ ను ఏబివిపి అధ్వర్యంలో గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ రాష్ట్ర పిలుపు మేరకు ప్రభుత్వ ప్రభుత్వ దిష్టి బొమ్మ దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. పేపర్ లీకేజి, పరీక్షల రద్దులతో మొదటి సాన్థంలో నిలిచిన ఘనత కేసిఆర్ ప్రభుత్వంకు దక్కుతుందని అన్నారు. నిరుద్యోగుల జీవితాలను ప్రభుత్వం రోడ్డున పడేవేయడం జరిగిందని అన్నారు. ఓటు బ్యాంకు కోసం అడపదడప నోటిఫికేషన్ విడుదల చేయడం లీకేజిల పేరుతో నిరుద్యోగులక జీవితాలను రోడ్డుకి ఈడుస్తుందని మండిపడ్డారు. సిఎం కేసిఆర్ నిరుద్యోగులకు బహిరంగ క్షమాపణ చేప్తూ తప్పుకు బాధ్యత వహించాలని అన్నారు. టిఎస్‌పిఎస్ పాలకవర్గాని వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారావేణి రంజీత్, మధు, కోటేష్, సంతు, అరుణ్, వినయ్, అనిల్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉండి పాదయాత్ర చేయడం విడ్డూరం

**-బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షుడు తిరుపతి యాదవ్**

రామగిరి-ప్రభాతవార్త

అధికారంలో జెడ్పీచైర్మన్‌గా ఉండి పాదయాత్ర చేయడం విడ్డూరం అని బ్లాక్ కాంగ్రేస్ అద్యక్షుడు తిరుపతి యాదవ్, మండల అద్యక్షుడు తోట చంద్రయ్య అన్నారు. రామగిరి మండలం సెంటినరీకాలనీ లోని ఐఎన్‌టీయూసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ పదేండ్లుగా అధికారంలో ఉండికూడా పుట్ట మధు చేస్తున్న పాదయాత్ర విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారంలో ఉన్నవాళ్ళే పాదయాత్ర చేస్తే ప్రజలు తమ సమస్యలు ఎవరికి చెప్పుకుంటారని అని ఎద్దేవ చేశారు. నియోజకవర్గంలో శ్రీధర్‌బాబు బలమైన నాయకుడు కాబట్టే, అభివృద్ది చేశాడు కాబట్టే, పది రోజుల పాదయాత్రలో కూడా శ్రీధర్‌బాబు పేరు తీయని ఉపన్యాసం లేదని అన్నారు. 40 ఏండ్లుగా ఒకే కుటుంబాన్ని ప్రజలు ఆదరిస్తు న్నారంటే వారు ఏవిధంగా పని చేస్తున్నారో తమ విజ్ఞతకే వదిలేస్తున్నామని, ప్రతి ఒక్క వర్గానికి న్యాయం చేసిన ఘనత శ్రీధర్‌బాబు కే దక్కిందన్నారు. శ్రీధర్‌బాబు చేసిన అభివృద్ధి చూసి ఓర్వలేకే విమర్శలు చేస్తున్నాడని విద్య, వైద్య, ఉపాధి ఏ పరంగ చూసినా ప్రతీ రంగానికి న్యాయం చేసిన ఘనత శ్రీధర్‌బాబుకే దక్కిందన్నారు. దుద్దిళ్ళ కుటుంబం మీద ప్రజలకు ఉన్న అబిమానాన్ని, మమకారాన్ని దూరం చేయడం కోసం బురదజల్లే ప్రయత్నం పుట్ట మధు చేస్తున్నాడని, ఎన్ని కుట్రలు చేసినా శ్రీధర్‌బాబు విజయాన్ని ఆపలేరని ధీమా వ్యక్తం చేశారు. మండల కాంగ్రేస్ అద్యక్షుడు తోట చంద్రయ్య మాట్లాడుతూ పుట్ట మదు చేపట్టిన పాదయాత్ర ప్రజలు లేని ప్రజా పాదయాత్రగా ఉందని అన్నారు. అధికారంలో ఒక టర్మ్ ఎమ్మెల్యేగా, ప్రస్తుతం జడ్పీచైర్మన్‌గా ఉండి ప్రజలకు మేలు చేసేది పోయి, సమస్యలు తీర్చేది పోయి పాదయాత్ర చేయడం దేనికి సాంకేతం అన్నారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో అధికారం లో ఉండి పాదయాత్రలు, దర్నాలు,



నిరసనలు చేయడం ఉన్నదూ చూడలేదని విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు చిందం మహేష్, కొప్పుల గణపతి, కొట్టె సందీప్, నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అద్యక్షుడు బర్ల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసి ముస్త్యాల శ్రీనివాస్, టౌన్ అద్యక్షులు కాటం సత్యం, నాయకులు కండె పోచం, మర్రి ఓదెలు, ఉడుత శంకర్, మట్ట రాజ్ కుమార్, మంథని రవిందర్, సిద్దం రాంనారాయణ, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే కార్మికులకు అనేక హక్కులు కల్పించిన ఘనత వెంకటస్వామిదే

రామగిరి-ప్రభాతవార్త

రామగిరి మండల భారతీయ జనతాపార్టీ ఆద్వర్యంలో గడ్డం వెంకటస్వామి 94వ జయంతిని సెంటినరీకాలనీ లో నిర్వహించారు. కాకా చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించిన అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మొలుమూరి శ్రీనివాస్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి ఏడుసార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి కార్మికుల సంక్షేమం కోసం అనేకమైన చట్టాలు, ప్రావిడెంట్ ఫండ్ కూడా తెచ్చిన ఘనత కాకా వెంకట స్వామి కే దక్కింద న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపి ఐటిసెల్ తొట్ల రాజు, యాట భూమేష్, కందుల రమేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల వార్త



# అర్హులకు గృహలక్ష్మి పథకం అందజేయాలి

**-ఏఐఎఫ్‌టియు రాష్ట్ర సభ్యులు సొమిశెట్టి దశరథం**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



పట్టణంలో అర్హులైన వారికి గృహలక్ష్మి పథకం అందజేయాలని ఏఐఎఫ్‌టియు రాష్ట్ర సభ్యులు సోమిశెట్టి దశరథం డిమాండ్ చేశారు. 2వార్డులో గృహలక్ష్మి పథకం అనర్హులకు గృహలక్ష్మి పథకం అందజేయడం జరుగుతుందని మున్సిపల్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దశరథం మాట్లాడుతూ గృహలక్ష్మి పథకంలో లబ్ధిధారులను పక్కకు పెట్టి అనర్హులకు అందజేశారని అరోపించారు. డబుల్ బ్రెడ్ రూం పంపిణిలో అవకతవకలు జరిగినాయని అన్నారు. చాల మంది వద్ద డబ్బులు తీసుకొని ఇండ్లు కేటాయించడం జరిగిందని అన్నారు. గృహలక్ష్మి పథకన స్కాం చేసే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ అయాజ్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవిణ్, బుచ్చవ్వ, లత, సునీత, మల్లవ్వ, సత్యనారయణ, కావ్య, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులకు బీసి స్టడి సర్కిల్ వరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



బీసి స్టడి సర్కిల్ నిరుద్యోగులకు వరంలాంటిదని బీసి స్టడి సర్కిల్ డైరెక్టర్ వెంకటస్వామి అన్నారు. స్టడి సర్కిల్‌లో శిక్షణ పోంది కానిస్టేబుల్ ఉద్యోగం పొందిన అభ్యర్ధులను గురవారం డైరెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మంత్రి కేటిఆర్ ప్రత్యేక చొరవతో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బీసి స్టడి సర్కిల్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. స్టడి సర్కిల్ నిరుపేద విద్యార్ధులకు వరంలాంటిందని అన్నారు. శిక్షణ పొందిన అభ్యర్ధులలో 8 మంది కానిస్టేబులుగా ఉద్యోగాలు సాధించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, దివ్వ, కిరణ్మయి, సురేష్, హరిష్, మురళి, ప్రసాద్, అనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్ధులను, నిరుద్యోగులను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తుంది

**-ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులను, విద్యార్ధులను బిఆర్ఎస్ ప్రభుత్వం విస్మరిస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ అన్నారు. గురువారం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ మణికంఠ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలు, సమస్యలకు నిలయంగా ఉన్న మంత్రి కేటిఆర్ పట్టించుకోవడం లేదని అరోపించారు. ఖాళి ఉన్న ఉద్యోగాలు భర్తి చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కెసిఆర్ కేటిఆర్ ఉద్యోగాలను వచ్చే ఎన్నికల్లో ఉడకొట్టి వారిని ఇంటికి పంపిస్తే రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రం విద్యార్ధులు, యువకులు, మేదావుల పోరాట పలితంగా సాధించుకోవడం జరిగిందని అన్నారు. ఖాళిగా ఉన్న ఉద్యోగాలు భర్తి చేయకుండా నోటిపికేషన్లు విడుదల చేసి పరిక్ష నిర్వహణలో తపులు లీకేజిలు నిర్వహిస్తు నిరుద్యోగుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం చెలగాటం అడుతుందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి రంజిత్, నాయకులు జస్వా, శ్రావణ్, గణేష్, రాము, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు దశాబ్దాల ప్రత్యక్ష సాక్ష్యం గోదావరిఖని ప్రెస్‌క్లబ్





- 80లక్షల వ్యయంతో నిర్మించిన భవనం ప్రారంభం
- నెరవేరిన జర్నలిస్టుల ఆకాంక్ష - త్వరలోనే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు సాధిస్తాం
- మరో 30లక్షల రూపాయలు కేటాయించిన ఎమ్మెల్యే కోరుకంటి చందర్

**గోదావరిఖని, ప్రభాతవార్త:** నాలుగు దశాబ్దాల కాలంగా రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలకు, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక ప్రగతికి నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తుంది గోదావరిఖని ప్రెస్‌క్లబ్. ఈ ప్రాంతంలో జరుగుతున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక, సాంస్కృతికంగా సంభవిస్తున్న అనేక పరిణామాలకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ప్రత్యక్షంగా నిలువుటద్దంలా ఒక భౌతిక సాక్ష్యం అని సీనియర్ జర్నలిస్టులు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ వ్యాఖ్యానించారు. గోదావరిఖని పట్టణంలో దాదాపు 82లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గోదావరిఖని నూతన ప్రెస్‌క్లబ్ భవనాన్ని ఎమ్మెల్యే చందర్ గురువారం నాడు వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ ఆడిటోరియంలో జరిగిన సభకు కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా హాజరై విలేకరులను ఉద్దేశించి మాట్లాడారు. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతం అంటే ఒక మహా విప్లవాలకు నిలయమని, అలాంటి విప్లవ సంఘాలకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఒక కేంద్రం అని అన్నారు. గోదావరిఖని పోరాటాల పురిటి గడ్డ అని, అలాంటి ఎన్నో పోరాటాలకు, ఉద్యమాలకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ అక్కున చేర్చుకున్న సజీవ సుదీర్ఘ చరిత్ర కలిగిన గోదావరిఖని ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణం నా చేతుల మీదుగా, నా నాయకత్వంలో జరగడం ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ఎమ్మెల్యే చందర్ అన్నారు.

**త్వరలోనే విలేకరులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పిస్తాం...** త్వరలోనే గోదావరిఖని ప్రెస్‌క్లబ్ సభ్యులందరికీ ఇండ్ల స్థలాలు ఇప్పిస్తామని, విలేకరులకు తీపి కబురు చెప్పారు. విలేకరులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ ఇంటి స్థలాల విషయాన్ని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ చెప్పడంతో విలేకరులు ఆనందం పొందారు. త్వరలోనే ఈ అంశాన్ని పరిష్కారం చేస్తానని తెలుపుతూ ఎన్నికల కోడ్ వెలువడక ముందే జర్నలిస్టులకు ఇండ్ల సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే ప్రెస్‌క్లబ్ ఆవరణలో వంట శాల ఏర్పాటు చేయడానికి మరో 30లక్షల రూపాయలు కేటాయించి ఇప్పిస్తానని ఆయన తెలిపారు.

**హైదరాబాద్ తర్వాత అతి పెద్ద ప్రెస్‌క్లబ్ గోదావరిఖని ప్రెస్‌క్లబ్ - సీనియర్ జర్నలిస్టులు**

తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ తరువాత రెండవ అతి పెద్ద ప్రెస్‌క్లబ్ గోదావరిఖని జర్నలిస్టులు మాత్రమే నిర్మించుకోగలిగారని సీనియర్ జర్నలిస్టులు అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా హైదరాబాద్ మినహా మిగిలిన ముఖ్య నగరాలైన విజయవాడ, వైజాగ్ లాంటి పెద్ద నగరాల జర్నలిస్టులతో గోదావరిఖని జర్నలిస్టులు నాయకత్వం విషయంలో కానీ, పోరాటాల విషయాలలో గానీ పోటీ పడి అన్ని రంగాలలో ముందు భాగంలో ఉంటుందని వారు అన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మల్లావజ్జుల అంజీ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ జర్నలిస్టులు అల్లంకి లచ్చయ్య, నాయిని మధునయ్య, కోల లక్ష్మణ్, మాదాసి రామ్మూర్తి, దేవరనేని మాధవ రావు తదితరులు మాట్లాడారు. కాగా కార్యక్రమానికి ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి పూదరి కుమార్, కోశాధికారి దయానందర్ గాంధీ సమన్వయం చేశారు. ఇంకా ఈ సమావేశంలో ఆర్జీ 1 జీఎం చింతల శ్రీనివాస్, రామగుండం డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్, బిఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి, అంతర్గాం జడ్పీటిసి ఆముల నారాయణ పాల్గొన్నారు. ఉపాధ్యక్షులు పందిళ్ల శ్యాం వందన సమర్పణ చేశారు. ఈ సమావేశానికి దాదాపు వంద మంది జర్నలిస్టులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో జ్యోతి విద్యార్థుల ప్రతిభ




**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని రాంబజార్‌లో గల జ్యోతి హైస్కూల్ విద్యార్థులు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 2 తేది వరకు సికింద్రాబాద్ బొల్లారంలో జరిగిన ఆరవ రాష్ట్రస్థాయి నెట్‌బాల్ పోటీలలో పాఠశాలకు చెందిన బాలికల విభాగంలో శరణ్య,సంజన, మధుప్రియ,రాగిణిలు బాలుర విభాగంలో రోహిత్,విశ్వ రోహన్,తౌహిద్‌లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని పాఠశాల డైరెక్టర్ బి.హరిచరణ్‌రావు ఒక ప్రకటనను తెలిపారు.రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొన్న విద్యార్థులను జ్యోతి పాఠశాల డైరెక్టర్ బి.హరిచరణ్‌రావు ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలకు కూడా తగిన ప్రాధాన్యమిచ్చి ఆరోగ్యమును పెంపొందించుకోవాలని చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్‌రావు, శ్రీధర్‌రావు, మౌనికరావు, అజిత, పిఈటిలు గౌతమ్, శుభాష్, నిఖిల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన అంగన్వాడీ టీచర్లు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లాలో గత నెల 11వ తేదీ నుండి సమ్మె చేస్తున్న అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గురువారం విధుల్లో చేరారు. ఈ మేరకు జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతిని కలిసి విధుల్లో చేరుతున్నట్లుగా లేఖ అందజేశారు. జిల్లాలో 777 అంగన్వాడీ కేంద్రాలుండగా 130 కేంద్రాల్లో పని చేస్తున్న 125 అంగన్వాడీ టీచర్లు, 105 మంది ఆయాలు సమ్మెలో ఉన్నారు. వీరంతా గురువారం నుండి యాధావిధిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి మాట్లాడుతూ.. లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం యధావిధిగా సేవలు అందించాలని ఆదేశించారు. ఆరోగ్యలక్ష్మి పథకాన్ని సక్రమంగా అమలు చేయాలని సూచించారు. అదేవిధంగా బిఎల్ఓలుగా ఉన్న అంగన్వాడీ టీచర్లు జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాలను పాటించాలని తెలిపారు.

# పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీతో గిరిజనులకు పూర్తి హక్కులు లభిస్తాయి

- ఉమ్మడి మానాల అభివృద్ధికి 100 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశాం
- 762 మంది గిరిజనులకు పోడు భూములకు పట్టాల పంపిణీ
- రోడ్లు భవనాల శాఖ మంత్రి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- పలు అభివృద్ధి అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, శంకుస్థాపన
- హర్షం వ్యక్తం చేసిన గిరిజన వాసులు





**రుద్రంగి, ప్రభాత వార్త:** మానాల, గిరిజన తండాల అభివృద్ధికి కృషి చేస్తున్నానని, పోడు భూములకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీతో ఇకపై గిరిజనులకే పోడు భూములపై పూర్తి హక్కులు లభించాయని బాల్కొండ ఎమ్మెల్యే, రోడ్డు భవనాల శాఖ మంత్రి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు అధికారులతో కలిసి పండుగ వాతావరణంలో గురువారం రుద్రంగి మండలం మానాల గ్రామంలో గిరిజనులకు పోడు భూములకు పట్టాల పంపిణీతో పాటు గిరిజన గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం, పలు పనులకు రోడ్డు భవనాల శాఖ మంత్రి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మీ తండాలో మీకే పాలన అప్పగించిన ఘనత కేసీఆర్ దే అన్నారు. మారుమూల గ్రామమైన ఒక్క మానాల గ్రామం నుండే 9 నూతన గ్రామపంచాయతీలు ఏర్పడడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఉమ్మడి మానాల పరిధిలో 762 మంది గిరిజనులకు 1750 ఎకరాల్లో పోడు భూములకు పట్టాల పంపిణీ చేసుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. బిక్కుబిక్కుమంటూ పంట పండించే దుస్థితి దూరమైందన్నారు. పట్టాల పంపిణీతో యజమానులుగా మారిన గిరిజనులు, ఎలాంటి ఆటంకాలు లేకుండా ధైర్యంగా పంటలు సాగు చేసుకోవచ్చని సూచించారు. ఉమ్మడి మానాల అభివృద్ధికి 100 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. మానాల ప్రజలంతా నా కుటుంబ సభ్యులే అని, నా వద్దకు పనికోసం వచ్చిన వారిని ఏ పార్టీ అని చూడకుండా పని చేశామని అన్నారు. హనుమాన్ తండా నుండి గొర్రె గుండం వరకు 1 కోటి 12 లక్షల రూపాయలతో బీటీ రోడ్డు, తాతామ్మ ఒర్రె వద్ద 2 కోట్ల 20 లక్షల రూపాయలతో బ్రిడ్జ్ పనులు, 60 లక్షల రూపాయలతో 11 కుల సంఘాలకు ప్రొసిడింగ్ కాపీలు ఇవ్వడం జరిగిందన్నారు. బడి తండాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. గిరిజన బాలికల విద్యకు భరోసా కల్పించాలనే సంకల్పంతో గైదిగుట్టతండా గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందన్నారు. గిరిజన తండాలను కలుపుతూ 6.5 కిలోమీటర్ల రింగు రోడ్డుకు బీటీ రోడ్డు వేయడంతో ప్రయాణ తిప్పలు చాలా వరకు తగ్గాయన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాల కోసం 20 లక్షల రూపాయల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసి నూతన గ్రామపంచాయతీలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మానాల - మరియడ్ల రోడ్డుకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. తీజ్ పండుగకు మహిళలకు తీజ్ భవనాలకు నిధులు మంజూరు చేశామని అన్నారు. కాంగ్రెస్, బిజెపి వాళ్ళు వచ్చి అయోమయంలో పడేసే మాటలు చెప్తున్నారన్నారు. మోసపు మాటలు నమ్మకుండా వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అభివృద్ధిని చూసి యువత ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. మీ కళ్ళ ముందు కనిపిస్తున్నదే వాస్తవమని అదే నమ్మాలని కోరారు. మానాల, తండా ప్రజలు ఆశీర్వాదం ఎల్లప్పుడు సిఎం కేసీఆర్ కు తనకు ఉండాలని కోరారు. నేను ఎప్పటికి మీ బిడ్డనే, మీరు నాపై చూపిస్తున్న ప్రేమ ఎల్లప్పుడు విద్యకు భరోసా కల్పించాలనే సంకల్పంతో గైదిగుట్టతండా గ్రామంలో రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం జరుగుతుందన్నారు. గిరిజన తండాలను కలుపుతూ 6.5 కిలోమీటర్ల రింగు రోడ్డుకు బీటీ రోడ్డు వేయడంతో ప్రయాణ తిప్పలు చాలా వరకు తగ్గాయన్నారు. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలకు పక్కా భవనాల కోసం 20 లక్షల రూపాయల చొప్పున నిధులను ప్రభుత్వం మంజూరు చేసి నూతన గ్రామపంచాయతీలను ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. మానాల - మరిమడ్ల రోడ్డుకు 8 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు జరుగుతున్నాయన్నారు. తీజ్ పండుగకు మహిళలకు తీజ్ భవనాలకు నిధులు మంజూరు చేశామని అన్నారు. అనంతరం బతుకమ్మ చీరలు, గ్రామీణ క్రీడల కింద అన్ని గ్రామాలకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, రాష్ట్ర నాయకులు తొట్టిపాటి నరసింహనాయులు, ఆర్డీవో మధుసూదన్, నిజామాబాద్ డిసిసి వైస్ చైర్మన్ రమేష్ రెడ్డి, డిఎస్‌సి నాగేంద్రచారి, ఎంపిపి గంగం స్వరూపరాణి, కమ్మర్పల్లి జడ్పిటిసి రాజాగౌడ్, తహశీల్దార్ శ్రీలత, ఎంపిడిఓ శంకర్, సిఐ కిరణ్ కుమార్, వైస్ ఎంపిపి పీసరి భూమయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షులు దేగావత్ తిరుపతి, ఎంపిటిసి గుగులోతు గంగిబాయి, సర్పంచులతో పాటు అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## కరీంనగర్ షీ టీం ఆధ్వర్యంలో ఆన్లైన్ కౌన్సిలింగ్




**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** మన యొక్క ప్రవర్తన మన యొక్క ఉన్నతికి, సమాజ ఉన్నతికి తోడ్పడాలని కరీంనగర్ ఉమెన్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. బుధవారం పోలీస్ హెడ్ క్వార్టర్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నందు రెండు విడతలుగా జరిగినటువంటి ఆన్లైన్ కౌన్సిలింగ్ నందు ఉదయం పూట నలుగురు మైనర్ రెస్పాండెంట్‌కు మధ్యాహ్నం 23 మేజర్ రెస్పాండెంట్స్ కు జూమ్ మీటింగ్ ద్వారా హైదరాబాద్ నుండి ప్రఖ్యాత సైకాలజిస్ట్ ఆఫీసర్లతో కౌన్సిలింగ్‌ను నిర్వహించారు. మహిళలను వేధించే పద్ధతిని మార్చుకోనట్లయితే నమోదు చేయబడే కేసుల వల్ల జీవితం అంధకారం అవుతుందని, వీరి పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తున్నామని ఆయన తెలిపారు. షీ టీమ్ కరీంనగర్ సిటీ నందు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని, మహిళలు, పిల్లలు గాని తమకు జరిగినటువంటి వేధింపులను నిర్భయంగా షీ టీమ్ దృష్టికి తీసుకురావచ్చని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారి వివరాలు పూర్తి గోప్యం ఉంచబడతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు, హెడ్ కానిస్టేబుల్ పరుశురాం, ఏఎస్ఐ విజయమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పర్లపల్లికి మంత్రి హరీష్‌రావు రాక

**తిమ్మాపూర్, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీశరావు గారు మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలంలోని పర్లపెల్లి గ్రామానికి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుటకు రానున్నట్లుగా మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రావుల రమేష్ తెలిపారు.

# ఈద్గాకు 8 ఎకరాల ప్రభుత్వ స్థలం కేటాయించడంపై బీజేపీ శ్రేణుల ఆందోళన

**- తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో, నిరసన ప్రదర్శన**
**- బీఆర్ఎస్‌వి మత ఓటు బ్యాంకు రాజకీయాలు**
**- బీజేపీ నేతలు బాస సత్యనారాయణ రావు, శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలంలో ఈద్గాకు 8 ఎకరాల భూమి కేటాయింపు చర్యలను నిరసిస్తూ బీజేపీ జిల్లా శాఖ కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో ఆందోళన చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి, కరీంనగర్ మంత్రి గంగుల కమలాకర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో, నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు బాస సత్యనారాయణరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్‌లు మాట్లాడుతూ.. కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వం మత ఓటు బ్యాంకు రాజకీయాలను ప్రజలంతా గమనించాలన్నారు. మైనార్టీ ఓట్లను ప్రసన్నం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం, కరీంనగర్ ఎమ్మెల్యే మంత్రి గంగుల కమలాకర్ రాజకీయ డ్రామాలు మొదలుపెట్టారని, అందులో భాగంగానే కొత్తపల్లిలో ఈద్గాకు 8 ఎకరాల స్థలం కేటాయింపుకు చర్యలు చేపట్టారన్నారు. ముఖ్యంగా కొత్తపల్లి మండలంలోని రైతులు ఐకేపీ సెంటర్ కోసం ఐదు ఎకరాల స్థలం కావాలని, గత సంవత్సరం కాలంగా కోరుతుంటే ఆ విషయాన్ని మంత్రి గంగుల కమలాకర్ పెడచెవిన పెట్టారని, ఇప్పుడు రాబోయే ఎన్నికల కోసం ఓవర్గా ఓట్ల కోసం ఎనిమిది ఎకరాల స్థలం ద్వారా దత్తం చేస్తున్నారని దుయ్యబట్టారు. రైతులు, పేదల ఇండ్ల అవసరాల కోసం వినియోగించాల్సిన ప్రభుత్వ భూమిని, ఓవర్గ మాత ఓట్ల కోసం, సొంత రాజకీయ అవసరాల కోసం వినియోగించే హక్కు ఎవరిచ్చారని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ మంత్రి గంగుల కమలాకర్ మత ఓటు బ్యాంక్‌ను కాపాడుకోవడానికి నానా తంటాలు పడుతున్నారని స్పష్టంగా అర్ధమవుతుందన్నారు. ప్రభుత్వం లోగడనే చింతకుంటలో ఐదు ఎకరాల స్థలం ఈద్గా కోసం కేటాయించినప్పుడు మళ్ళీ కొత్తపల్లిలో 8 ఎకరాల స్థలం కేటాయించాల్సిన అవసరం ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. మైనార్టీ మత ఓట్ల కోసం నేడు కేసీఆర్ సర్కార్ కొత్త రకాల స్కీంలను ప్రకటించిందని, ఆ వర్గ ఓటర్ల కోసం తాయిలాలు అందిస్తూ, పెద్దపీట వేస్తూ, మిగతా వర్గాల ప్రజలను బీఆర్ఎస్ చిన్న చూపు చూస్తుందని మండిపడ్డారు. బీఆర్ఎస్ మత ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మత ప్రార్ధనల కోసం 8 ఎకరాలు స్థలం కేటాయింపును బీజేపీ పక్షాన తీవ్రంగా ఖండిస్తూ, వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈద్గాకు స్థలం కేటాయించడానికే ప్రభుత్వం, మంత్రి గంగుల కమలాకర్ మొగ్గుచూపి ముందుకు పోతే బీజేపీ నుండి తీవ్ర ప్రతిఘటన తప్పదని, కరీంనగర్ అసెంబ్లీ ప్రజల శక్తిని కూడా చూపెడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధుల బొంతల కళ్యాణ్, జానపట్ల స్వామి, గాజె రమేష్, సిద్ధి సంపత్, ఉడిలె సుధాకర్, కటకం లోకేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్, నాయకులు పుప్పాల రఘు, దుబాల శ్రీనివాస్, యెన్నం ప్రకాష్, నాంపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్యారేజీ సిబ్బందికి శిక్షణా తరగతుల ప్రారంభం

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బస్ స్టేషన్ కరీంనగర్ ఆవరణలోని సమావేశ మందిరంలో టీఎస్ఆర్టీసీ ఏప్రిల్ నుండి అక్టోబర్ 2023 ట్రైనింగ్ ఛాలెంజ్‌లో భాగంగా గ్యారేజీ సిబ్బందికి శిక్షణా శిబిరాన్ని కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి.వినోద్‌కుమార్, కరీంనగర్ రీజనల్ మేనేజర్ ఎన్.సుచరితతో కలిసి ప్రారంభించారు. ఈ శిక్షణ శిబిరంలో మెకానికల్ సూపర్వైజర్లు, మెకానిక్‌లు, ఆర్టీసన్స్, గ్యారేజీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఈ శిక్షన ఎంతో ఉపయోగపడుతుందని, దీనివలన గ్యారేజీలోని బస్సులకు అవసరమైన మరమ్మత్తులు చేసి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుటకు ఈ శిక్షణా కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ శిక్షనా కార్యక్రమము నేటి నుండి ఈనెల 13వ తేదీ వరకు నిర్వహించబడుతుందని, ప్రతిరోజు 60 మంది గ్యారేజీ సిబ్బందికి ఈ శిక్షణా కార్యక్రమంలో శిక్షణ ఇవ్వబడుతుందని, రీజియన్‌లోని 11 డిపోలలో నుండి దాదాపు 500 మంది గ్యారేజీ సిబ్బందికి ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



డిప్యూటీ మేనేజర్(మెకానిక్) కె.సత్యనారాయణ, డిపో మేనేజర్లు కరీంనగర్ 1, కరీంనగర్ 2 ఎల్.మల్లేశం, వి.మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ ఎం.చంద్రయ్య, డిపో సూపర్వైజర్లు కవిత, వీరస్వామి, తిరుపతి డిప్యూటీ రీజనల్ మేనేజర్ (మెకానికల్), కరీంనగర్ కార్యాలయ మెకానికల్ సూపర్వైజర్ రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సుడా అధికారులతో సమీక్షా సమావేశంలో చైర్మన్ జివిఆర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనరగ్ జిల్లా కేంద్రంలోని శాతవాహన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయంలో సుడా చైర్మన్ జి.వి.రామకృష్ణారావు అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సుడా వైస్ చైర్మన్ ప్రఫుల్ దేశాయ్, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు మాట్లాడుతూ.. సుడా పరిధిలో లే అవుట్‌ల అనుమతులు, నిబంధనల ప్రకారమే ఇవ్వాలని, సుడా పరిధిలోని గ్రామాలలో నగరే సుందరీకరణ, వీధి దీపాలు, సెంట్రల్ లైటింగ్, సిసి రోడ్లు, ట్యాంక్ బండ్‌ల నిర్మాణాలకు రూ.7.13కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రూ.15కోట్లతో సుడా పరిధిలో నిర్మాణం ఉన్న పనులలో నాణ్యత లోపం లేకుండా, పనులలో జాప్యం జరగకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. సుడా పరిధిలోని గ్రామాల నుండి ఎల్ఆర్ఎస్ క్రింద మొత్తం 15569 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, ఈ దరఖాస్తుల పరిశీల ప్రక్రియ ప్రారంభమైందని తెలియజేశారు. ఇది నిరంతన ప్రక్రియ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుడా సభ్యులు చీటీ రాజేందర్‌రావు, మంద రమేష్, చిగిరి శోభ, తోట మధు, వొళ్లాల శ్రీనివాస్, వంగర రవీందర్, కాటం సురేష్, తిరుపతి నాయక్, సుడా అధికారులు నాగమల్లేశ్వర్ రావు, కిష్టప్ప, విద్యాసాగర్, వెంకటేశం, సత్తయ్య, ఆంజనేయులు, రింషా తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జాతీయ షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అక్టోబర్ 6 నుండి 8 వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరగనున్న 42వ జాతీయ స్థాయి జూనియర్ అండర్-19 షూటింగ్ బాల్ చాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి డి.అశ్విత్ పటేల్ ఎంపికయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రితేష్ మెహతా తెలిపారు. ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో జరిగిన జూనియర్ రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ చాంఫియన్ షిప్ పోటీలలో అండర్ 19 బాలుర జూనియర్ విభాగంలో డి.అశ్విత్‌పటేల్ అత్యుత్తమ ్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడని, జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన డి.అశ్విత్ పటేల్‌ను పాఠశాల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రాకేష్, వియుఎం ప్రసాద్, వినోద్‌రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహతా, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రాము, రవీంద్ర పాత్రో, హరిప్రియ, సరిత, పిఈటీలు గోలి సుధాకర్, సరిగోమ్ముల రాజు, పండుగ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్ వార్త

## వాసర హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్

**- 5 కిలోల గడ్డను కడుపులో నుంచి తొలగించిన డాక్టర్ జ్యోతి**



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** నగరంలోని వాసర హాస్పిటల్‌లో గురువారం అరుదైన ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. రామడుగు మండలం గోపాలరావుపేటకు చెందిన వీరమ్మ 70 సంవత్సరాల మహిళ కడుపులో నుండి సుమారు 5 కిలోలపైన ఉన్న గడ్డను ఆపరేషన్ చేసి తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ జ్యోతి నాగసముద్రం మాట్లాడుతూ.. సాధారణంగా ఒకటి నుండి రెండు కిలోల వరకు ఉండడమే పెద్ద సమస్యగా ఉంటుందని, అలాంటిది బీపీ షుగర్‌తో బాధపడుతున్న పేషెంట్‌కు 5 కిలోల గడ్డ ఉండడం అతిపెద్ద సమస్య, ఆపరేషన్ చేయడం కూడా క్లిష్టతరమైన పని అని, ఇటువంటి అరుదైన ఆపరేషన్ విజయవంతంగా చేయడం జరిగిందని తెలిపారు.

## వేడుకగా అట్టహసంగా అల్ఫోర్స్ బతుకమ్మ ఉత్సవాలు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్‌లో గురువారం వేడుకగా ప్రకృతి సంతృప్తిపడేలా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ బతుకమ్మ కార్నివల్కుకు ముఖ్యఅతిథిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, సాంప్రదాయబద్ధంగా శ్రీ దుర్గామాత విగ్రహానికి పూజా కార్యక్రమం చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ పండుగకు ప్రత్యేకత ఉందని, ఆడపడుచులకు గొప్ప పండుగ అని అన్నారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం కూడా పాఠశాలలో బతుకమ్మ వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో గొప్పగా నిర్వహించుకోవడం ఆ మాతా కృపా అని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి నృత్యాలు చాలా ఆకర్షించాయి. ప్రత్యేకంగా ప్రాంగణంలో నిర్వహించినటువంటి దసరా మహోత్సవ సంభరం అంభరానంటింది. శమి పూజా, వాహన పూజ, ఆయుధ పూజ, రావనాసుని వధ కార్యక్రమంలో భాగంగా నిర్వహించారు. సుమారు 150 మంది విద్యార్థినులు సాంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావర్ణాన్ని రెట్టింపు చేశారు. అదేవిధంగా సుమారు 300కుపైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి, వారి ఆనందాన్ని కొలాట ద్వారా ప్రదర్శించారు. పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన డిప్యూటీ మేయర్ స్వరూప రాణి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** తెలంగాణ ఆడ పడుచులకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ పండుగ కానుగా అందిస్తున్న బతుకమ్మ చీరలను 37వ డివిజన్ మీకోసం కార్యాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూప రాణి హరిశంకర్ గురువారం పంపిణీ చేశారు. జవాన్ సంజీవ్, ఇంచార్జ్ ఆఫీసర్ శ్రీలత, ఆర్పీ తార, ఆర్పీ సునీత, ఓబీ వనజ, మహిళలు పాల్గొన్నారు.




# అభ్యర్థుల ముంగిట.. నిరుద్యోగుల పెను సవాల్..

**- 1000 మందితో నామినేషన్ పర్వానికి సమాయత్తం..**
**- పి.వి. జిల్లా కోసం జెఎసి బిఆర్ఎస్ నేతలపై ఒత్తిడి..**

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ఆనాడు బంతి భోజనంలో హుజురాబాద్ జిల్లాగా ఏర్పడే అవకాశం ఉన్న కొత్త మంది నేతల ఆధిపత్య పోరులో ఆనాటి జెఎసి ఉద్యమం నీరుగారిపోయింది. కొత్త జిల్లా ఏర్పాటు ఆనాడు కావడం వారికి ఇష్టంలేదని, ఆ తరువాత నియోజకవర్గ ప్రజలకు తెలిసింది. ఆనాటి నుండి హుజురాబాద్ నియోజకవర్గాన్ని పి.వి. జిల్లాగా మార్చాలని 2016నుండి లోలోపట మసులుతూనే ఉంది. కొద్ది రోజుల్లో రాష్ట్ర అసెంబ్లీకి జరగబోయే సాధారణ శాసనసభ ఎన్నికల్లో కరీంనగర్ పాత జిల్లా పరిధిలోని హుజురాబాద్ నియోజకవర్గాన్ని, హుస్నాబాద్ నియోజకవర్గాన్ని కలిపి 13మండలాలతో పివి జిల్లా ఏర్పాటును డిమాండ్ చేస్తూ, అఖిల పక్ష నేతలు, ప్రజాసంఘాలు, జెఎసి ఆధ్వర్యంలో ఉద్యమం ఊపందుకుంది. దీనితో హుజురాబాద్ అసెంబ్లీ స్థానం నుండి పోటి చేసే బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్, బిఎస్పి పార్టీల అభ్యర్థులకు పి.వి.జిల్లా ఏర్పాటు నినాదం పెను సవాల్‌గా మారింది. ఎన్నికల ముందే రాజకీయ పార్టీలు తమ వంతను తెలియజేయాలని జెఎసి ప్రజాసంఘాలు పట్టుబడుతున్నాయి. రెండు రోజుల క్రితం జాయింట్ ఆక్షన్ కమిటీ ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో హుజురాబాద్ కేంద్రంగా పి.వి. జిల్లా ఏర్పాటు చేయవల్సిందని తీర్మాణం చేసారు. బుధవారం రాత్రి బిఎస్పి రాష్ట్ర కన్వీనర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ జమ్మికుంటలో జరిగిన సభలో పి.వి. జిల్లా ఏర్పాటుకు తాము సానుకూలంగా ఉన్నామని వెల్లడించారు. జెఎసి నేతలు గురువారం మాజీ పార్లమెంట్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన మాజీ మంత్రి కెప్టెన్ లక్ష్మికాంతరావును జెఎసి నేతలు కలిసి పి.వి. జిల్లా ఏర్పాటుపై వినతి పత్రం సమర్పించారు. సానుకూలంగా స్పందించిన కెప్టెన్ లక్ష్మికాంతరావు జెఎసి నేతల వెంట ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు వద్దకు రావడానికి సంసిద్ధతత వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద కుమార్‌పై జెఎసి ఒత్తిడి తీసుకువస్తున్నారు. బిజెపి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్‌కుమార్, హుస్నాబాద్ శాసనసభ్యుడు ఒడతల సతీష్‌కుమార్‌లపై జెఎసి నేతలు, ప్రజా సంఘాలు ఒత్తిడి తీసుకువస్తున్నారు.



### 1000 నామినేషన్లకు కసరత్తు ప్రారంభం..

గత లోకసభ ఎన్నికలలో నిజమాబాద్ లోక్‌సభ స్థానం నుండి రైతాంగం ఏ విధంగా నామినేషన్ల కోలాహలం సృషించారో.. అధికార బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలలోపే పి.వి. జిల్లా ప్రకటించగా పోతే, విద్యావంతులైన అన్ని సామాజిక వర్గాల నిరుద్యోగులను 13మండలాల నుండి నామినేషన్లు వేయించడానికి వామపక్ష నాయకులు, ప్రజాసంఘాలు, జెఎసి నేతలు, ప్రజలు సమాయత్తం అవుతున్నారు. రెడ్డి సామాజిక వర్గం 100మంది అభ్యర్థులు, ముదిరాజ్ సామాజిక వర్గం నుండి 100మంది అభ్యర్థులు, వెలమ సామాజిక వర్గం నుండి 100మంది అభ్యర్థులు, మిగతా అన్ని సామాజిక వర్గాల నుండి 700మంది అభ్యర్థులను అందులో 500మంది ఎస్సి, ఎస్టి కులాల నుండి నిరుద్యోగ అభ్యర్థులను నామినేషన్లు వేయించడానికి జెఎసి నేతలు పావులు కదుపుతున్నారు. నామినేషన్ల రుసుంలో ఎస్సి, ఎస్టిలకు తక్కువ సొమ్ము చెల్లించే అవకాశం ఉండడంతో ఎక్కువ మందిని నామినేషన్లకు సంసిద్ధం చేస్తున్నారు. పి.వి. జిల్లా ఏర్పాటులో ఎన్నికల ప్రకియకు ముందే ప్రకటించకపోతే 1000 నామినేషన్లు వెయ్యాలని జెఎసి తీర్మాణించింది. ఈ 1000 నామినేషన్లలో 2021 అక్టోబర్‌లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తమ గలాన్ని వినిపించేందుకు ఆనాడు నామినేషన్లు వేసిన విషయం విధితమే. ఇప్పుడు తాజాగా రానున్న ఎన్నికల్లో ముకుమ్మడిగా పోటీ చేసేందుకు జెఎసి ముందుకు అడుగులు వేస్తున్నది. అధికార పక్షం ఎన్నికలకు ముందు జిల్లా ఏర్పాటు ప్రకటించి చేతులు దులుపుకుంటే, హుజురాబాద్ ప్రాంత ప్రజలు మోసపోతారని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు నోట హుజురాబాద్ జిల్లా ఏర్పాటు మాట ప్రకటిస్తే ఈ ప్రాంత ప్రజలు సమత్తించే అవకాశం ఎంతమాత్రం లేదు. ఏదిఎమైన ప్రభుత్వ పరంగా జిల్లా ఏర్పాటు ప్రకియ అధికారికంగా వెలువడాలని ఈ ప్రాంత ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దీనితో హుజురాబాద్ బరిలో పోటిచేసే రాజకీయ పార్టీల అభ్యర్థులకు పి.వి.జిల్లా ఏర్పాటుపై ప్రతిపక్ష పార్టీలు, మేము సమ్మతి అంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్న, అధికార బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లా ఏర్పాటుకు ప్రకటిస్తే నియోజకవర్గంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తె అవకాశాలు పూర్తిగా సన్నగిల్లిపోతాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## పివి హుజురాబాద్ జిల్లా సాధన నా బాధ్యత

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

కమలాపూర్, ప్రభాత వార్త:



పివి హుజురాబాద్ జిల్లా సాధన జేఏసి ఆధ్వర్యంలో నాయకులు గురువారం కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. హుజురాబాద్ కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం వల్ల వివిధ గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యం ఉంటుందని, ఒకప్పుడు పాత తాలూకాగా హుజురాబాద్ ప్రసిద్ధి చెందిందని నాయకులు వివరించారు. దీనికి స్పందించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... హుజురాబాద్ జిల్లా తప్పకుండా ఏర్పడుతుందని, అది నా బాధ్యత అని తెలిపారు. అన్ని అర్హతలు ఉన్న హుజురాబాద్ జిల్లాను తప్పకుండా ఏర్పాటు చేయుటకు త్వరలోనే సిఎం కేసీఆర్ ని కలిసి విజ్ఞప్తి చేద్దామని వివరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## హమాలీ తండ్రి కోరిక తీర్చిన తనయుడు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామానికి చెందిన అంబటి లింగయ్య హమాలీ పని చేస్తూ ఆర్థిక ఇబ్బందులతో చనిపోగా అంబటి రాణా ప్రతాప్ కానిస్టేబల్ ఉద్యోగాన్ని సాధించాడు. కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగం సంపాదించాలి అని నాన్న చెప్పే వారని, నాన్న ఆశయం నెరవేర్చిన అన్న సంజీవ్ కూడా కాగ్‌లో ఆడిటర్‌గా విజయవాడలో డ్యూటీ చేస్తున్నాడని, అన్న స్పూర్తితో చదివి కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని రాణా ప్రతాప్ సంతోష ం వ్యక్తం చేశారు.

## చిన్నకోమటిపల్లిలో పెద్దమ్మగుడికి భూమి పూజ చేసిన ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి

ప్రభాతవార్త, ఇల్లందకుంటః



ఇల్లందకుంట మండలంలో గల చిన్నకోమటిపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న పెద్దమ్మగుడి నిర్మాణానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి గురువారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పెద్దమ్మగుడి నిర్మాణానికి తన ఎమ్మెల్సీ కోటా నుండి ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్స్‌ను అందిస్తున్నానని అలాగే పెద్దమ్మగుడి పూర్తి నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును కూడా తానే భరిస్తానని గ్రామస్తులకు మాట ఇచ్చారు. అలాగే గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన ఎల్లమ్మతల్లి గుడి నిర్మాణానికి కూడా రెండు రోజుల్లో వారికి కూడా ఐదు లక్షల రూపాయల ప్రొసీడింగ్‌ను అందిస్తానని అన్నారు. అంతేకాకుండా రజకులకు మిగతా అన్ని కులస్తులకు ఏం కావాలన్నా చేసిపెడతానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తుందని కావున గ్రామస్తులు రాబోయే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి తనను ఎంఎల్‌ఏగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్, బీఆర్ఎస్ నాయకులు పోలసాని సత్యనారాయణ, పొడేటి రామస్వామి, గ్రామ సర్పంచ్ స్వరూప, ఉప సర్పంచ్ రవి, వార్డు సభ్యులు, మాజి సర్పంచులు, ఎంపిటీసిలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త

## జమ్మికుంటలో కాక జయంతి వేడుకలు

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కసబోజుల వెంకన్న ఆధ్వర్యంలో మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి (కాక) 94వ జయంతి వేడుకలు జమ్మికుంట గాంధీ చౌరస్తా వద్ద ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన పేద ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎంతో మంది పేద ప్రజలకు ఇండ్లు కట్టించి గుడిసెలు వెంకటస్వామిగా కీర్తింపబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పోతిరెడ్డి మల్లయ్య, చిన్నింటి నాగేంద్ర, ఎగ్గేని శ్రీనివాస్, ఎండి. సలీం తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రభుత్వ విప్ కౌశిక్ రెడ్డి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని ఎంపిఆర్ గార్డెన్ లో గురువారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ సర్పంచ్ ఎండి. రఫీఖాన్ కూతురు వివాహానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కౌశిక్ రెడ్డి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితో పాటు జమ్మికుంట మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, కేడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ పింగిళి రమేష్, తక్కళ్ళపల్లి సత్యనారాయణ రావు, పొడేటి రామస్వామి, రంజీత్ గౌడ్, పలు వార్డుల కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి

**-లంబాడీల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు నరేష్‌నాయక్**

కోనరావుపేట, ప్రభాతవార్త

ఎస్టీ కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా లంబాడీల ఐక్యవేదిక అధ్యక్షుడు నరేష్‌నాయక్ డిమాండ్ చేశారు. గురువారం కోనరావుపేట మండలం నిమ్మపల్లి గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెండు ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్పొరేషన్ నిధులు ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం విడుదల చేయాలేదన్నారు. దానితో అర్హులైనా లబ్ధిదారలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆరోపించారు. గతంలో కార్పొరేషన్ ద్వారా యువతకు సబ్సీడితో కూడిన రుణాలు మంజూరు చేస్తే, వాటితో ఉపాధి మార్గాలను పొందారని అన్నారు. రెండో సారి బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన పగ్గాలు చేపట్టిన తర్వాత ఎస్టీ కార్పొరేషన్‌ను నిధులు కేటాయించకుండా, దానిని ఎత్తివేసే కుట్రలు చేస్తుందనీ అన్నారు. యువతకు కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేస్తామని చెప్పి, ఇంటర్వ్యూలు చేసి, సెలెక్ట అయిన అభ్యర్థులకు రుణాలు మంజూరు చేయాలేదన్నారు. కార్యక్రమంలో మోతిరాం నాయక్, భూపతి నాయక్, రాంజీనాయక్, రాంరెడ్డి నాయక్, పరేంగినాయక్, కిషన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్ల నిధులు మంజూరు కావడం పట్ల హర్షం

- రామగుండం నగర పాలక సంస్థ 14వ సాధారణ సమావేశం
- అభివృద్ధి పథంలో రామగుండం: నగర మేయర్ డాక్టర్ బంగి
- రామగుండంను జనగామ కార్పొరేషన్‌గా పేరు మార్చడంపై చర్చ

గోదావరిఖని, ప్రభాతవార్త.



నాలుగు నెలల వ్యవధిలోనే రెండు సార్లు రామగుండం నగరాన్ని మంత్రి కెటిఆర్ సందర్శించడం, ఈ ప్రాంత అభివృద్ధి టియుఎఫ్ఐడిసి ద్వారా 100 కోట్ల రూపాయలను మంజూరు చేయడం సంతోషకరమైన విషయమని నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. నగర పాలక సంస్థ 14వ సాధారణ సమావేశం గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలోని కౌన్సెల్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ నేతృత్వంలో రామగుండం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. రామగుండం నగరాన్ని మంత్రి కెటిఆర్ దత్తత తీసుకుంటానని ప్రక టించడం పట్ల ఆయనకు కౌన్సెల్ పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అజెండాలో పలు అంశాలు ప్రవేశ పెట్టి ఆమోదం తెలిపారు. ఎన్నికల నియామవళితో అంతరాయం ఏర్పడకుండా 50 డివిజన్‌లలో కార్పొరేటర్లు సూచించిన ప్రకారం చేపట్టాల్సిన అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు. అభివృద్ధి పనుల టెండర్లు పొంది పనులు చేయకుండా ప్రజలను ఇబ్బందులు పెడుతున్న ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు తరువాతి టెండర్‌లలో పాల్గొనకుండా అనర్హత విధించాలని, ప్రవేశ పెట్టి తీర్మాణాన్ని ఆమోదించారు. రామగుండం నగర పాలక సంస్థ పేరును రామగుండం జనగామ మున్సిపల్ కార్పొరేషన్‌గా మార్చడంపై చర్చ జరిగింది. ఈ విషయంలో ప్రజాభిప్రాయ సేకరణ జరపాలని కొందరు, సున్నితమైన అందరికీ సంబంధించిన అంశమైనందున చర్చించి, ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మరి కొందరు, స్థానికుల ఆధార్



కార్డులు, ఓటర్ కార్డుల్లో మా ర్పులు అవస రం ఏర్పడుతాయేమోనని మరికొం దరు కార్పొరేటర్లు సంశయం వ్యక్తం చేశారు. రామగుండం పేరును తొలగించడం లేదని, రామగుండంతోపాటు జనగామ పేరును బ్రాకెట్‌లో జత చేయాలని మాత్రమే కోరుతు న్నామని 8, 9వ డివిజన్ల కార్పొ రేటర్లు దాతు శ్రీనివాస్, జనగామ కవిత సరోజిని వివరణ ఇచ్చారు. వాస్తవానికి ఈ అంశంపై నిర్ణయం తీసుకోవడం నగర పాలక సంస్థ పరిధిలోనిది కాదని, మేయర్, డిప్యూటీ మేయర్ తెలిపారు. అయినప్పటికీ పలువురు కార్పొరేటర్ల సూచన ప్రకారం స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, జిల్లా మంత్రి అందరి దృష్టికి తీసుకెళ్లి ఏకాభిప్రాయంతో తదనుగుణంగా తగు చర్య తీసుకుందామని మేయర్ అన్నారు. రానున్న సద్దుల బతుకమ్మ పండుగల సందర్భంగా అద్దె ప్రతిపాదికన ఆయా డివిజన్‌లలో ఎల్ఈడి లైట్లు, సిరీస్ బల్బులు, అద్దె ప్రాతిపదికన ఏర్పాటు చేయడానికి రూ.25లక్షలు కేటాయిస్తూ ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, కమీషనర్ సిహెచ్.నాగేశ్వర్, ఎస్ఇ చిన్నారావు, మున్సిపల్ అధికారులు, వివిధ సంస్థలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను జయప్రదం చేయండి

**- ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్ మాదిగ**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఆలంపూర్ నుంచి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ అక్టోబర్ 7న చేపట్టే మాదిగల విశ్వ రూప మహా పాదయాత్రను జయప్రదం చేయాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ అంబాల రాజేందర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో ఆలంపూర్ మాదిగల విశ్వ రూప మహా పాదయాత్ర వాల్ పోస్టర్‌ను ఎంఎస్‌పి నియోజక వర్గ ఇన్‌ఛార్జి తాండ్ర శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పాదయాత్రలో పల్లెల్ని ఏకం చేస్తాం మోసాన్ని చేధించి జాతికి విజయాన్ని అందించేలా జాగృతం చేస్తామని, మాదిగ, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని బ్రహ్మరథం పట్టాలని పిలుపునిచ్చారు. మామిడిపల్లి బాపయ్య, ప్రభాకర్, శనిగరం సదానందం, కొండ్రా వివేక్, శ్యాం, మహేష్, వినీత్, ఉపేందర్, నరేష్, అజయ్, సాయి, సందీప్, దేవేందర్, ప్రభాస్, కిషన్, రాజీవ్, విష్ణు, శశి కాంత్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవి యాదవ్

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవి యాదవ్ నియమితులయ్యారు. గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ కాంగ్రెస్ రామగుండం కార్పొరేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పాతపల్లి రవి యాదవ్‌ను నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనను నియమించినందుకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాంసింగ్ రాజ్‌ఠాకూర్‌కు, నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, నగర కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్‌కు, నాయకులు కాల్వ లింగస్వామి, ఎం.రవికుమార్, ఖాజా ఫక్రుద్దీన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రామగుండంలో ఈ సారి కాంగ్రెస్ గెలుపునకు తన సాయశక్తుల పని చేస్తానని ఆయన అన్నారు.

## క్రీడా సామగ్రి కిట్ల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని 14 గ్రామ పంచాయతీలకు గాను 10 క్రీడా ప్రాంగణాలకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా క్రీడా సామాగ్రి కిట్లు మంజూరు అయ్యాయి. ఈ మేరకు గురువారం ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజాప్రతినిధులకు క్రీడా సామాగ్రి కిట్లను ఎంపిపి జక్కుల ముత్తయ్య పటేల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీస్తూ, వారిని ప్రోత్సహించడంలో భాగంగా ఈ క్రీడా సామగ్రి కిట్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. వీటిని గ్రామీణ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపీవో బైరి వేణు మాదవ్, పలువురు సర్పంచ్‌లు తదితరులున్నారు.

## అభివృద్ధి, సంక్షేమం కేవలం బిఆర్‌ఎస్‌తోనే సాధ్యం

**-జడ్పి చైర్మన్, మంథని బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



అభివృద్ధి, సంక్షేమం కేవలం బిఆర్‌ఎస్‌తోనే సాధ్యమని పెద్దపల్లి జడ్పి చైర్మన్, మంథని నియోజక వర్గ బిఆర్‌ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. గురువారం ప్రజా ఆశీర్వాద యాత్ర 11వ రోజు వెంకట్రావ్‌పల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని శ్రీలంక సిరికే క్వార్టర్స్, కుమారస్వామి నగర్, కేకే నగర్‌లో చేపట్టారు. బిఆర్‌ఎస్ నాయకులు బుర్ర ముత్యాలు గౌడ్, పాశం శ్రీనివాస్ యాదవ్‌లు జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు గజమాలతో ఘన స్వాగతం పలటికారు. పాదయాత్రలో బిఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద మొత్తంలో పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్‌కు సా ్వగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాటడుతూ కుట్రలు, కుతంత్రాలు, నక్కిజిత్తులే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ప్రజల్లో చైతన్యం వస్తేనే భవిష్యత్ తరాలు బాగు పడుతాయని అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిన సేవలందిస్తున్నానని, ప్రజలు ఆలోచించి పని చేసే వారిని ఆదరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంట వెంకట రమణా రెడ్డి, జక్కుల దామోదర్, మందల కిషన్ రెడ్డి, ఐలి శ్రీనివాస్, కండెం సురేష్, కొండ్ర స్టాలిన్ గౌడ్, గుడెల్లి రామచందర్, సమ్మయ్య, మహమ్మద్ ఫయాజ్, ఎండి.పాషా, ప్రశాంత్ గౌడ్, ఎర్రవెల్లి గోపాల్ రావు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## బతుకమ్మ చీరల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో బతుకమ్మ చీరలను గురువారం ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అందజేశారు. ముత్తారం మండల కేంద్రంలో వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు చేతుల మీదుగా బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. ఉప సర్పంచ్ సతీష్, కో ఆప్షన్ సభ్యుడు చల్ల సమ్మయ్య, కోల విజయ్, కార్యదర్శి సంతోష్, కారోబార్ రజనీకాంత్, రేషన్ డీలర్లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ మహిళలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని పోతారం గ్రామంలో జడ్పిటిసి చెలుకల స్వర్ణలత అశోక్ కుమార్ చేతుల మీదుగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నెత్తెట్ల మహేందర్, ఎంపిటిసి బియ్యాని శ్యామల సదానందం, పంచాయతీ కార్యదర్శి జీవన్, ఉప సర్పంచ్ తుడూరి నరేందర్, అంగన్‌వాడీ కార్యకర్త శోభా రాణి తదితరులున్నారు.

## చందుర్తి మండలంలో 12 మంది కానిస్టేబుల్‌గా ఎంపిక

చందుర్తి, ప్రభాతవార్త.



బుధవారం వెలువడిన కానిస్టేబుల్ ఫలితాలలో చందుర్తి మండలం నుంచి 12 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. పెద్దమొత్తంలో కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక కావడం ఇదే మొదటి సారి. మండలంలోని మల్యాల గ్రామం నుంచి ఏకంగా ఐదుగురు, చందుర్తి మండల కేంద్రం నుంచి ఒకరు, ఎన్గల్ గ్రామానికి చెందిన ఒకరు, ఎన్గల్ గ్రామానికి చెందిన ఒకరు, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు, జోగాపూర్ గ్రామం నుంచి ఒకరు, కిష్టంపేట గ్రామ నుంచి ఒకరు కానిస్టేబుల్ ఉద్యోగాన్ని సాధించారు. మల్యాల గ్రామానికి చెందిన కొండా మనోజ్ (ఎఆర్ కానిస్టేబుల్), అర్షం వికాస్ (సివిల్ కానిస్టేబుల్), కట్కూరి అజయ్ (ఎఆర్ కానిస్టేబుల్), మెరుగు ఉదయ్ (టిఎస్‌ఎస్‌పి కానిస్టేబుల్), మ్యాదరి విశ్రుత్ ఎంపికయ్యారు. చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ (టిఎస్ఎస్‌పి), ఎన్గల్ గ్రామానికి చెందిన గడ్డం చంద్రశేఖర్ (ఎఆర్ కానిస్టేబుల్), కిష్టంపేట గ్రామానికి చెందిన గంగుల శ్రీకాంత్, నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పెరుక రాజేందర్, వెంగలి జలంధర్, జాగిరి ప్రశాంత్‌లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన వారు మాట్లాడుతూ తమకు పోలీస్ ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న కృషి, పట్టుదలతో కష్టపడి ఉద్యోగాన్ని సాధించడం జరిగిందని అన్నారు.

## ఘనంగా వెంకటస్వామి జయంతి వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) 94వ జయంతి వేడుకలను గొట్టిముక్కల సురేష్ రెడ్డి (జిఎస్ఆర్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్ఫూర్తి మానసిక వికలాంగుల పాఠశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ముందుగా మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకటస్వామి (కాకా) చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కందునూరి ప్రమోద్, మోర మనోహర్, మోసంపల్లి శ్రీధర్, సయ్యద్ ఫయాజ్, కుమార్, కందుల శ్రీనివాస్, జక్కుల శ్రీకాంత్, రేండ్ల వేణు, యాతం అనిల్, రాజనీకర్ తదితరులున్నారు.

# యమపురికి రహదారి..?

**-ప్రమాదకరంగా మారిన రామన్నపేట-కొలనూర్ ప్రధాన రహదారి**
**-కలెక్టరేట్‌కు కూత వేట దూరంలో ప్రమాదకరంగా కల్వర్టు**
**-మరమ్మతులు మరిచిన అధికారులు**
**-కూలిన వంతెన వద్ద ప్రమాదసూచికలు కరువు**
**-ప్రమాదాలకు గురఅవుతున్న వాహనదారులు**
**-చోద్యం చూస్తున్న అధికారులు**
**-కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించాలంటున్న స్థానికులు**

కోనరావుపేట,ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలో ప్రమాదకంగా రహదారి మారింది. ఆ రోడ్డెంటా వాహనదారులు ప్రయాణిస్తే, యమపురికి వెళ్లతామనే భయాందోళనకు గురిఅవుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో వెళ్లె ఈ రహదారి పూర్తిగా ప్రమాదకరంగా మారిన మరమ్మతులకు నోచుకోవడం లేదు. ఏకంగా జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ సొంత గ్రామమైనా కోనరావుపేట మండలం రామన్నపేట ప్రధాన రహదారి దుస్థితి ఇలా ఉందని పలువురు ఆరోపిస్తున్నారు. రామ న్నపేట నుంచి కొలనూర్‌కు వెళ్లె ప్రధాన రహదారి మధ్యలో ఉన్న కల్వర్టు కూలిపోయి, ప్రమాద కరంగా మారింది. గత కొద్ది రోజులు గా కూలిన కల్వర్టును మరమ్మతుకు నోచుకోక పోవడంతో తర చూ వాహ నదారులు ప్రమాదాలకు గురి అవుతు న్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఈ రహదారి వెంట సిరిసిల్ల జిల్లా కేంద్రానికి వెళ్లుతుం టారు. ప్రతి రోజు దారి వెంట వాహనాల రద్దీ ఎక్కువగానే ఉం టుంది. కల్వర్టు ఒకవైపు పూర్తిగా కూలిపోగా, మరో పక్కా కల్వర్టు పై వేసి తారు రోడ్డు సైతం కొట్టుక పోవడంతో వాహ నదారులు రా కపోకలకు ఇబ్బందిగా తయారైంది. ఈ దారి వెంట కొత్త వారు ప్రయాణం చేస్తే,తప్పకుండా ప్రమాదానికి గురి అవుతున్నారని స్థానికులు చెబుతు



న్నారు. అదేవి ధంగా ఈ గ్రామానికి బస్సు సౌకర్యం లేకపోవ డంతో ఎక్కువగా మంది ద్విచక్రవాహనాలు, ప్రైవేట్ వాహనాలను నమ్ముకుంటారు. అలాంటి గ్రామానికి బస్సు సౌకర్యం లేకున్నా, రోడ్డు కూడా అధ్వాన్నంగా ఉండడం పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు అధికారులకు, పాలకులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి స్పందించి, కూలిపోయిన ప్రధాన రహదారి కల్వర్టుకు పూర్తి మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకోవాలని రామన్నపేట-కొలనూర్ గ్రామాల ప్రజలకు కోరుతున్నారు.

## మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని ధర్నా

రామడుగు ప్రభాతవార్త:



విద్యా వాణిజ్య వ్యాపార సముదాయంగా పేరుగాంచిన గోపాల్‌రావుపేట గ్రామాన్ని తక్షణమే మండల కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు వివిధ పార్టీల నాయకులు గురువారం గోపాల్‌రావుపేట గ్రామంలో స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి దర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గోపాల్‌రావుపేట గ్రామం చుట్టుప్రక్కల ఆరు మండలాల పరిధిలోని సుమారు 40 గ్రామాలకు ప్రధాన కూడలిగా వ్యవసాయ మార్కెట్ యార్డు 24 గంటల ప్రసూతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పశు వైద్యశాల కేంద్రంతోపాటు కార్పోరేట్ హస్పిటల్, మూడు వాణిజ్య బ్యాంకులు, రెండు పెట్రోల్ బాంకులతోపాటు, సెంట్రల్ లైటింగ్ తో కూడిన సౌకర్యాలు ఉన్నాయన్నారు. తమ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని గత 40 ఏళ్లుగా పోరాటం చేస్తున్న నాయకులు హమీలు ఇవ్వడమే తప్ప ఆచరణలో చేసి చూపించడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గోపాల్‌రావుపేట గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించకపోతే చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలమద్దతు రాబోయే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరించారు. స్థానిక పోలీసులు జోక్యం చేసుకుని వారికి నచ్చచెప్పి ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న, వెంకటరామిరెడ్డి, ఉపసర్పంచ్ ఎడవెల్లి మధుసుదన్ రెడ్డి, ఎడవల్లి నర్సింహారెడ్డి, ఆలువాల విష్ణు, పొన్నం శ్రీనివాస్, పోచంపల్లి నరేష్, విద్యాసాగర్, నేరెళ్ల కవిత రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

రామడుగు ప్రభాతవార్త:



మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన 50 మంది యువకులు గురువారం చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ మేడిపల్లి సత్యం అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం వారందరికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పంజాల శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు జవ్వాజి హరిష్, కట్ల శంకర్, తడగొండ లక్ష్మణ్, మల్లేష్, మాల ప్రశాంత్‌కుమార్, తడగొండ సోను, తడగొండ చింటూ, సైల శంకర్, నీలం పర్శరాం, చెవిటి సాయికిరణ్, తొడేటి అశోక్, నాంపెల్లి రంజిత్, పాకాల సాగర్, తడగొండ శ్రీను, బక్కశెట్టి తిరుపతి, బక్కష్టి సాగర్, పదం హరీష్, తడగొండ లడ్డు, తడగొండ పావు తదితరులు పాల్గోన్నారు.

## రెడ్ల ఆత్మీయ సమ్మేళనంకు తరలిన కొడిమ్యాల మండల రెడ్డి సంఘాల నాయకులు

కొడిమ్యాల,ప్రభాతవార్త :



రెడ్డి ఐక్యవేదిక ఆధ్వర్యంలో రెడ్డి కార్పొరేషన్ సాధనకై రెడ్ల ఆత్మీయ సమ్మేళనం మేడిపల్లిలో గురువారం జరిగిన కార్యక్రమానికి మండలం నుండి పెద్ద ఎత్తున రెడ్డి సంఘాల సభ్యులు తరలివెళ్లడం జరిగింది.కొడిమ్యాల తూర్పు,పడమర రెడ్డి సంఘాల సభ్యులు,మండలంలోని మిగితా గ్రామాల రెడ్డి సంఘం సభ్యులు తరలి వెళ్లారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘాల నాయకులు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని,50 సంవత్సరాల నిండిన ప్రతిరైతుకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరుతూ,తమ హక్కుల సాధనకై డిమాండ్ చేస్తూ తరలివెళ్లారు.వెళ్లిన వారిలో గడ్డం చంద్రమోహన్‌రెడ్డి,పాశం కిషన్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,కిషన్‌రెడ్డి,సింగిరెడ్డి తిరుపతి రెడ్డి,గోపాల్‌రెడ్డి,లక్ష్మారెడ్డి,జితేంధర్‌రెడ్డి,మల్లారెడ్డి,తిరుపతిరెడ్డి,రాజిరెడ్డి,శ్రీనివాస్‌రెడ్డి,రమణారెడ్డి,రత్నాకర్‌రెడ్డి,తదితరులు వెళ్లారు.

## గొల్లపల్లిలో కళ్యాణలక్ష్మి,బతుకమ్మ చీరల పంపిణీ

గొల్లపల్లి,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశాల ప్రకారం కళ్యాణలక్ష్మి చెక్కులు,బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి నక్క శంకరయ్య,జెడ్పిటిసి గోస్కుల జలేంధర్,మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాంపెల్లి హనుమండ్లు,చందోళి పాక్స్ ఛైర్మన్ గందే వెంకట్‌మాధవరావు,యూత్ అధ్యక్షులు చెవుల రవీంధర్,యూత్ కన్వీనర్ కిష్టంపేట్ రామచంద్రరెడ్డి,బిఆర్ఎస్‌వి అధ్యక్షులు ఆవారి చందు,ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు,నాయకులు, కార్యకర్తలు,అదికారులు,ఎంపిడివో, ఎంఆర్‌వో తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మీ విజయం విద్యార్థులకు ఆదర్శం కావాలి

**- బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిదిలోని రాగంపేట లో పోలీస్ కానిస్టెబుల్ ఉద్యోగులుగా ఎన్నికైనా కల్లెం అజయ్ రెడ్డి, రాచకొండ సాయి, తమ్మనవేని శ్రీనాథ్, గొల్లపల్లి అనిల్‌ల తల్లిదండ్రులను బిజేపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యాక్షులు స్థానిక ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి గ్రామ పెద్దలతో కలిసి శాలువాలతో సత్కరించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకే విడతలో నలుగురు తమ గ్రామ యువకులు పోలీస్ ఉద్యోగం సాధించడం హర్షనియమని అన్నారు. ఉద్యోగ పరీక్షల్లో నెగ్గిన రాగంపేట విద్యార్థులు ఉన్నత ప్రమాణాలు నెలకొల్పి తమ గ్రామం పేరు నిలబెట్టారని శ్రద్ద పట్టుదలతో నిలిస్తే విజయం సాధించవచ్చని నిరూపించారని వారిని ఆదర్శంగా తీసుకుని యువత తమకు నచ్చిన రంగాల్లో విజయం సాధించాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముంజాల అశోక్, సింగసాని కనుకయ్య, ఆవుల సదయ్య, అమరగాని కొమురయ్య, మామిడి లచ్చయ్య, ఐతరవేని అంజయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు రాచకొండ రేణుక, లచ్చయ్య, లచ్చిరెడ్డి, ఇందిర, తమ్మనవేని మల్లయ్య, లక్ష్మి, గొల్లపల్లి మల్లేశం, జహేదాబీ, చిలుకమ్మ, తదితరులు పాల్గోన్నారు.

## మానవత్వాన్ని చాటుతున్న ఎమ్మెల్యే సతీమణి దీవేన

గంగాధర ప్రభాతవార్త:



అనుకోని కారణల వల్ల అకాల మరణం చెందిన కుటుంబాలను ఎమ్మెల్యే సతీమణి సుంకె దీవేన పరామర్శించి మానవత్వాన్ని చాటుతున్నారు. ఈ మేరకు గంగాధర గ్రామంలో రోడ్డు ప్రమాదంలో ట్రాక్టర్‌పై నుండి కిందపడి చనిపోయిన సంపంగి రాము కుటుంబాన్ని పరామర్శించి ఐదువేల రూపాయలు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. సంపంగి రాము కుమారులు చిన్న పిల్లలు కావడం వల్ల ఇద్దరు పిల్లల చదువుల నిమిత్తం బాద్యత తీసుకుంటామని హమీ ఇచ్చారు. కాసారం గ్రామానికి చెందిన న్యాతరి దుర్గ పోషయ్య అనారోగ్యం కారణంగా చనిపోగా పరామర్శించి ఐదువేల రూపాయలు, 25 కిలోల రైస్‌బ్యాగునుఅందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు నవీన్‌రావు, కాసారం గ్రామ సర్పంచ్ వేముల దామోదర్, మాజీ ఎంపిటిసి న్యాతరి శివశంకర్, సీనియర్ నాయకులు ఆకుల మధుసుదన్, రెండ్ల శ్రీనివాస్, వేముల అంజి, సముద్రాల అజయ్, సుంకె అనిల్, మామిడిపల్లి అఖిల పాల్గోన్నారు.



# ప్రాథమిక సహకార సంఘం నూతన గోదాం ప్రారంభోత్సవం

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కరీంనగర్ వారి ఆత్మ సహాయంతో ఎంఎస్సీ పథకం ద్వారా నాబార్డ్ నిధులు 38 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన నూతన గోదామును తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే సంయుక్తంగా గురువారం ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాకముందు గోదాముల సామర్థ్యం తక్కువగా ఉండేదని కేవలం 23 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం మాత్రమే ఉండేవని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 70 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మాణం చేసుకున్నామని ముఖ్య మంత్రి మందుచూపుతోనే గోదాముల సామర్థ్యం పెంచుకున్నామని దేశం నీటి యాజమాన్య పద్ధతులను తెలుసుకోవాలంటే తెలంగాణకు వెళ్లి నేర్చుకోవాల్సిందేనని పలు రాష్ట్రాల వాళ్లు మన



రాష్ట్రం వైపు చూస్తున్నారని ఈ ఘనత కేవలం మన తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సహకార సంఘాలను బలోపేతం చేసి ప్రస్తుతం సహకార బ్యాంకులలో ఆన్‌లైన్ విధానాలను రూపొందిస్తున్నామని కామన్ సర్వీసెస్ సెంటర్లను కూడా తీసుకొస్తున్నామని, మునుపు ఎన్నడూ లేని విధంగా సహకార సంఘాల ద్వారా అత్యధికంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని రైతుల వద్ద ధాన్యాన్ని కొని సులభతరం చేస్తున్నామని అన్నారు. స్వర్గీయ కాల్వ రామచంద్రారెడ్డి కుటుంబం కార్యాలయం గోదాం నిర్మాణానికి 6 గంటల భూమిని విరాళంగా ఇవ్వడం జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్‌రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగల తిరుపతిరెడ్డి, ఎంపిపి న్యూనేటి సంపత్‌కుమార్ యాదవ్, స్థానిక సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, సొసైటీ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ కామెడీ సంధ్య, సొసైటీ డైరెక్టర్లు నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, కేడీసీసీ బి. మేనేజర్ కరుణశ్రీ, సీఈవో కోలేటి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిఆర్‌ఎస్ సంక్షేమ పథకాలు

## - ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకంపల్లి మడిపల్లికాలనీ, గ్రామంలో గడపగడపకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు బీమా ఉచిత విద్యుత్ కళ్యాణలక్ష్మీ షాదీ ముబారక్ సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ అంటే నమ్మకమని ఆ నమ్మకంతోనే రాష్ట్రంలో పెద్దపల్లిలో మూడోసారి కూడా గులాబీ పార్టీని గెలిపిస్తారని ఆశాభం వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మునుపెన్నడిలేని విధంగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల బూటకపు హామీలతో మభ్యపెట్టి ప్రయత్నాలు చేసిన అసలైన అభివృద్ధి కండ్ల కట్టినట్లు చూపించిన బిఆర్ఎస్ కె ప్రజలు మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దాసరికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనెటి సంపత్‌యాదవ్, జెడ్పీటిసి వంగల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య యాదవ్, స్థానిక సర్పంచులు ఆకుల చిరంజీవి, తీగల స్వప్న, రాణి, మంద రమ, ఎంపిటిసి సంపత్, నాయకులు జిన్న రామచంద్రారెడ్డి, శిలారపు మల్లయ్య, వెంకన్న, నాగరాజు, మోహన్, నాంసాని నాగరాజు, ఆకుల వివేక్‌పటేల్, కాసర్ల తిరుపతి, బండారి కనకయ, నర్సింగ్, గట్టు సంపత్, కూకట్ల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న చలో హైదరాబాద్ ముదిరాజుల మహాసభ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతావార్త :



ఈ నెల 8న చలో హైదరాబాద్ ముదిరాజుల ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు మండలంలోని ఆయా గ్రామాల ముదిరాజులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ బొజ్జం సారయ్య, ఉమ్మడి జిల్లా మాజీ డైరెక్టర్ రేకుల రఘులు కోరారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గురువారం ముదిరాజుల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ముదిరాజ్ కులస్థులు అధధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని తమ సత్తా చాటి రాజకీయ పార్టీల్లో జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లు తమ హక్కులు సాధించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కలవేన రమేష్, మండల ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాదగిరి శ్రీను, కార్యదర్శి చిక్కుల సాంబయ్య, ప్రచార కార్యదర్శి పులి రవి, సలహాదారులు పిట్టల శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు గట్టు శంకర్, దాసరి మల్లేష్, ఊదరి పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కిపల్లి శివజ్యోతికి గురుబ్రహ్మ అవార్డు ప్రధానం

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి శివజ్యోతి నాగరాజు లకు అకాడమిక్ అచ్చుమెంట్ అవార్డు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లఓ సమతా గోపాల నిలయంలో వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు ముఖ్య అతిథులు ప్రభుత్వ అధికారి ఐఏఎస్ హోదా కమిర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ చింతల శ్రీనివాస్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ అకాడమీ స్థాపించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి ఎంతోమందికి సమాజసేవకురాలుగా పనిచేస్తున్నందకు ఈ గురు బ్రహ్మ అవార్డు ఆమెకు అందజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ జి. శ్రీధర్‌బాబు, డాక్టర్ సిహెచ్ వెంకట చారి, జయప్రకాష్ నాయర్, డాక్టర్ త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న శివజ్యోతి, నాగరాజులను పలువురు గ్రామస్థులు అభినందనించారు.



# మండలంలోని యువత పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక

జూలపల్లి,ప్రభాతవార్త :





జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట, అబ్బాపూర్, జూలపల్లి, తేలుకుంట, వడుకాపూర్ పలు గ్రామాలకు చెందిన యువతీ, యువకులు కానిస్టేబుల్‌గా ఎంపికైనారు. ఎంపికైన వారిలో జూలపల్లి గ్రామానికి చెందిన మల్లెతుల శేఖర్, సాగర్, కొండ కళ్యాణ్, దొడ్ల సుస్మీత(సోనీ), కాల్వ వెంకటేష్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన గోరువంతుల సాయికుమార్, గాండ్ల నరేష్, కుమ్మరిక కుంటకు చెందిన తమ్మడవేణి అక్షిత, కత్తెర్ల రవికుమార్, తేలుకుంట గ్రామానికి చెందిన కోడూరి సురేష్, తడ్కపెల్లి అనిల్, వడుకాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల నాగరాజు, అరికోళ్ల వంశీకృష్ణ, అరికోళ్ల హరికృష్ణ వీరందరిది వ్యవ సాయ ఆధారిత కుటుంబం కొంతమంది విద్యార్థులు కూలి బిడ్డలు వీరి తల్లిదండ్రులు రెక్క అడితే డొక్కాడని కుటుంబాలు కానిస్టేబుల్‌గా ఎన్ని కవ్వడం మండలానికి గర్వకారణం అని మండల నాయకులు, గ్రామప్రజలు వీరికి అభినందనలు తెలిపారు.

# లాలపల్లెరెడ్డి సంఘం చైర్మన్‌గా మల్లారెడ్డి

ఎలిగేడు,ప్రభావార్త :

ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామరెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించుకున్నారు. రెడ్డి సంఘం చైర్మన్‌గా బద్దం మల్లారెడ్డి వైస్ చైర్మన్‌గా గడ్డం లింగారెడ్డి, కోశాధికారిగా ఏలేటి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి తమ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి సంవ త్సరం దసరా ముందు నూతన కార్య వర్గాన్ని ప్రకటించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నూతన కమిటీ రెడ్డి సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తారని ఆశిస్తున్నట్లు రెడ్డి సంఘం నాయకులు అన్నారు.



# వెంకట్వామి జయంతి వేడుకలు

ఎలిగేడు,ప్రభాతవార్త :



కేంద్ర మాజీ మంత్రి కాక వెంకటస్వామి జయంతి వేడుకల్ని గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి, జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎలిగేడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాస్కర్‌రెడ్డి, కవ్వపల్లి భాస్కర్, కవ్వంపల్లి సదయ్య, శశికుమార్, వంశీ, వెంకటేష్, సందీప్, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :



ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేసి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నయ్య గుర్తింపు పొందుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్రవంతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, సర్పంచులు సింధుజ, మాడ కొండల్‌రెడ్డి, సింగిరెడ్డి ఎల్లవ్వ, వెంకటేశ్వరరావు, గొల్లే కావేరి భూమేష్‌లతో పాటు అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, కార్యదర్శులు, డీలర్లు పాల్గొన్నారు.

# ప్రతి పేదవాని సంక్షేమమే పుట్టలింగమ్మ ట్రస్టు ధ్యేయం

## మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ

మంథని - ప్రభాతవార్త

ప్రతిపేదవాని సంక్షేమ కోసం పుట్ట లింగమ్మ ట్రస్టు నిరంతరం కృషి చేస్తుందదని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మంథని మునిసిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. గురువారం పుట్ట లింగమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత ఈఎన్‌టి వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జడ్పీ చైర్మన్ పుట్ట మధు తన తల్లి పేరుతో ఏర్పాటు చేసినట్రస్టు ద్వార అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే వారికి ఎక్కాల పుస్తకంతో మొదలు పెట్టి నేడు ఉన్నత చదువులు చదువుకునే విద్యార్థులకు అనేక రకాల సహాయం చేయటం జరుగుతుందన్నారు. పేద వర్గాలకు ఉచితంగా వైద్యం అందించాలనే సంకల్పంతో ట్రస్టు ద్వార హైదరాబాద్‌కు చెందిన ప్రధాన ఆసుపత్రుల సమాకారంతో వైద్యసేవలు



అందిస్తున్నామన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో డాక్టర్ రావూస్ ఈఎన్‌టి ఇంటర్నేషనల్ ఆసుప త్రి, రెనె ఆసుపత్రి, రజని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సౌజన్యంతో నిర హించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, కౌని లర్లు వికె రవి, సీపతి బానయ్య, నక్క నాగేంద్ర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గం అభివృద్దే నా జీవితాశయం

## కాంగ్రెస్ పార్టీ మాయమాటలు నమ్మకండి

మంథని - ప్రభాతవార్త



మంథని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ది పర్చటమే తన జీవితాశయమని తనకు కుటుంబ బాధ్యతలు పూర్తి అయ్యాని మిగిలింది నియోజకవర్గం ప్రజల బాధ్యతేనని బిఆర్ఎస్ అభ్యర్థి జడ్పీ చైర్మన్ పుట్ట మధు అన్నారు. గురువారం మంథని పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదయాత్ర ముగింపు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత 15 రోజుల నుండి మంథని నియోజకవర్గంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాదయ పాదయాత్ర గురువారం మంథని మండల కేంద్రానికి చేరుకుని పట్టణంలో పాదయాత్ర నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలోమాట్లాడారు. మంథని నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయటానికి ముఖ్యమంత్రి కెసిఆర్ పూర్తిస్థాయిలో తనకు సహాయసహకారాలు అందిస్తారని ఆయన అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ హయంలో ఏ ఒక్కరికి ఇండ్లు ఇప్పించలేదని రా ష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్లలో కుంభకోణం జరిగింది మంథని నియోజకవర్గంలోనే అని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియాద్వార తనపైన తప్పు డు ప్రచారం చేస్తున్నారని తానుచేయని తప్పులను చేసినట్లుగా చూ పిస్తున్నారని ఆయన అ న్నారు. తనను చం పటానికి తన సా మాజిక వర్గానికి చెం దిన వారిని కాంగ్రెస్ ఉసిగొలొ ్పతుందన్నారు. తనను కాపాడుకోవలసిన భా ధ్యత మంథని నియోజకవర ్గం ప్రజలదేనన్నారు. మూడోసారి రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మంథనిలో తనను ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ని యోజ వర్గాన్నిపూర్తిస్థాయిలో అ భివృద్ది చేస్తాఅన్నారు. దళితబంధు, గృహలక్ష్మి లాంటి పథకాలనున ప్రతి సంవత్సరం వస్తాయని అవి అర్హులైన వారందరికి అందిస్తామనా న్నరు. ప్రతి సంవత్సరం గృహలక్ష్మి పథకంకు సంబందించిన ఇండ్లనను ఇతర నియోజకవర్గాలకన్నా ఎక్కువ తీసుకరావచ్చే కృషిచేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే కుట్రలను ఎక్కడికక్కడే తిప్పికొట్టడానికి బిఆర్ఎస్ కార్యకర్తలు అప్ర మత్తంగా ఉండాలన్నారు. రెండు నెలల పాటు పార్టీకోసం కష్టపడి తనను గెలిపిస్తే 5సంవత్సరాలు మిమ్మల్ని నేడు కాపాడుకుంటా అ న్నారు. ప్రజా అశీర్వాద యాత్రలో నియోజక వర్గ ంలోని ప్రజలు తమ దృష్టికి కేవలం ఇండ్ల గురించే చెప్పారని వాటిని పరిష్కరిస్తా న్నన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వార ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామాల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. గ్రామాల్లో బిఆర్ఎస్ పథకాల గురించి ప్రజల్లో చర్చించాలన్నారు. రానున్న రెండు నెలలు బిఆర్ఎస్ కార్యకర్తలుల పార్టీకోసం అంకిత భావంతో కృషిచేయాలన్నారు. తనకు ప్రజా అశీర్వాద యాత్రలో సహకరించిన ప్రతి ఒక్క కార్యకర్తకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత, భూపాలపల్లి జడ్పీ చైర్మన జక్కు శ్రీహర్షిణి, మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ, జిల్లా గ్రందాలయం చైర్మన్ రఘువీర్‌సింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరెపల్లి కుమార్, ఎంపిపి కొండ శంకర్, జడ్పీటీసీ తగరం శంకర్‌లాల్, మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్‌తో నియోజకవర్గంలోని వివిధ ప్రజాప్రతినిధులు,

# ధర్మపురి వార్త

## ఫొటో ఎక్స్‌పోలను ఫొటో, వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలి

ముత్తారం, ప్రభాతవార్త.



ఫొటో ఎక్స్‌పోలను మండలంలోని ఫొటో, వీడియో గ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని, ఈ కార్యక్రమాల ద్వారా ఆధునిక సాంకేతికతను ఫొటో, వీడియో గ్రాఫర్లు పునికి పుచ్చుకోవాలని ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు అన్నారు. హైదరాబాద్‌లోని కెబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరుగనున్న ఫొటో ఎక్స్‌పోకు సంబంధించిన పోస్టర్లను ముత్తారం మండల ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ముత్తారం ఎస్ఐ మధుసూదన్ రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు అనుము వీరాస్వామి, ఉపాధ్యక్షులు తిరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి గూట్ల తిరుపతి, చొప్పరి రమేష్, దేశిని రాజు, వెంగళ రాజు, కుమార్, ప్రశాంత్ తదితరులున్నారు.

## ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సభకు తరలివెళ్లిన మండల నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



మంథని నియోజక వర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ చేపట్టిన ప్రజా ఆశీర్వాద యాత్ర ముగింపు సందర్భంగా మంథనిలో గురువారం జరిగిన భారీ బహిరంగ సభకు ముత్తారం మండలం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు గురువారం తరలివెళ్లారు. వైస్ఎంపిపి సుదాటి రవీందర్ రావు ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు అలువోజు రవీందర్, ఉప సర్పంచ్ దేవనూరి సతీష్, సింగల్ విండో డైరెక్టర్లు గుజ్జ గోపాల్ రావు, అల్లం నిర్మల పాపయ్య, వార్డు మెంబర్స్ సాంకే కుమార్, రాగుల రవీందర్, ఇనుముల కుమార్, చిటిరెడ్డి బాపు రెడ్డి, కాలేవేనా బాలమల్లు, పలువురు కార్యకర్తలు ఉన్నారు.

## ఆడపడుచుల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

చందుర్తి, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్రంలో ఆడప డుచుల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. గురువారం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జడ్పిటిసి నాగం కుమార్‌తో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఆరు సంవత్సరాల నుంచి బతుకమ్మ చీరలను తెలటంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల మహిళలకు బతుకమ్మ కానుకగా అందించడం జరుగుతుందని అన్నారు. చందుర్తి మండలానికి 13,451 చీరలు రాగా, అన్ని గ్రామ పంచాయతీలలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల సమక్షంలో పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను మన ప్రభుత్వం చేపడుతుందని, 60 ఏళ్లలో జరగని పనులు 10 సంవత్సరాలలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమ్మ ఆనంద్, ఎంపిడిఓ రవీందర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో ప్రదీప్, ఏపిఎం రజిత, నాయకులు బైరగోని రమేష్, ఉప సర్పంచ్ రాజయ్య, పంచాయతీ కార్యదర్శి సందీప్, వార్డు సభ్యులు తదితరులున్నారు.

## పండ్ల వ్యాపారుల కోసం మోడ్రల్ ఫ్రూట్ మార్కెట్

గోదావరిఖని, ప్రభాతవార్త.

దశాబ్దా కాలంగా పండ్ల హోల్ సేల్ వ్యాపారులు ఎదురు చూస్తున్న మోడ్రన్ ఫ్రూట్ మార్కెట్ కళను నెరవేరుస్తున్నామని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. రూ.10లక్షలతో రామగుండం కార్పొరేషన్ 27వ డివిజన్‌లో మోడ్రన్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణంకు గురువారం రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ శంకుస్థాపన చేసి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మోడ్రన్ ఫ్రూట్ మార్కెట్ నిర్మాణంతో పండ్ల వ్యాపారులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రామగుండం దశాబ్ది ప్రగతి సభలో రాష్ట్ర మంత్రి కెటిఆర్ రామగుండం నియోజక వర్గాన్ని దత్తత తీసుకుంటానని ప్రకటించారని, రామగుండం, సిరిసిల్ల, సిద్ధిపేట తరహాలో రాబోయే కాలంలో మారబోతుందని అన్నారు. రామగుండం నియోజక వర్గ ప్రజలందరూ ఎన్నికల్లో ఆశీర్వదించి, బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజారిటీ అందించాలని కోరారు. కార్యక్రమంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక్ రావు, కార్పొరేటర్లు కలువల శిరీష సంజీవ్, నాయకులు కౌశిక హరి, సిరాజోద్దీన్ తదితరులున్నారు.



## అల్వాల మల్లేశం మృతి దళిత జాతికి తీరని లోటు

తిమ్మాపూర్,ప్రభాత వార్త:

మండలంలోని రామకృష్ణకాలనీకి చెందిన అంబేద్కర్ సంఘ నాయకులు,దళిత సంఘాల నేత అల్వాల మల్లేశం మృతి దళిత సంఘాలకు తీరని లోని సర్పంచ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు బోయిని కొంరయ్య ,పారునంది జలపతి,మాతంగి శంకర్ అన్నారు. అనారోగ్యంతో గురువారం ఆయన మృతి చెందగా మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు,దళిత సంఘాలు,అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఆయన మృతదేహం వద్దనివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ దళితుల అభ్యున్నతికి మల్లేశం చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు.అనంతరం ఆయన అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

మంథని వార్త

# నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన యాత్ర

**కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, డిసిసి అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం నియోజక వర్గంలో శుక్రవారం నుంచి ప్రజా దీవెన యాత్ర ప్రారంభిస్తున్నట్లు రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. . ప్రజాదీవెన పేరుతో నేటి నుంచి కొనసాగే ఈ యాత్ర రోజూ 4 డివిజన్ల చొప్పున పర్యటిస్తామని తెలిపారు. వీటితోపాటు నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన కూడా పర్యటించి ప్రజల దీవెనలు పొందుతామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, కుటుంబ పాలనను వివరిస్తూ, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే లాంటి ప్రముఖులు రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర ప్రజలకు చేసిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా మహిళలకు వర్తింపజేసే 2500 పెన్షన్, గృహలక్ష్మి కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండ్ సరఫరా చేస్తామని, విద్యార్థులకు పది లక్షల రూపాయల విద్యాభృతి, రైతులకు 2లక్షల రుణ మాఫీ, 15వేల రూపాయల రైతు బంధు, కౌలు రైతులకు కూడా వర్తించేలా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, రేషన్ కార్డుకు పోతే తొమ్మిది వస్తువులు పంపిణీ జరిగేలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలులోకి తెస్తామని ఆయన తెలిపారు. తప్పకుండా కెసిఆర్ అవినీతి పాలనను విసిగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని ఈ సారి రాష్ట్రంలో తప్పకుండా



అధికారంలోకి వస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రామగుండంలో డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ హంగామా చేస్తున్నారని, మరో హుజూరాబాద్ ఉప ఎన్నికలా డబ్బులను విచ్చలవిడిగా చల్లుతున్నారని, నాయకులను లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారని మక్కాన్‌సింగ్ ఆరోపించారు. తమను ప్రజలు ఎక్కడ వెళ్తున్న అక్కున చేర్చుకుంటున్నారని, ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలని అందరూ ఎదురు చూస్తున్నారని, తమకు డబ్బుతో అమ్ముపోయే నాయకుల కంటే ప్రజా దీవెనలు అత్యంత ముఖ్యమని, తాము ఈ ప్రజాదీవెన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. శుక్రవారం నుంచి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3లోని అమ్మవారి ఆలయంలో పూజలు జరుపుకొని, ఈ ప్రజా యాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేశం, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు ముస్తాఫా, సనా ఫక్రుద్దీన్, పెండ్యాల మహేష్, నాజీమోద్దీన్ తదితరులున్నారు.

## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

*చందుర్తి, ప్రభాతవార్త.*



బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ ఉద్యోగం సాధించడంతో స్థానిక నాయకులు గురువారం హరీష్‌ను సన్మానించారు. అక్కనపల్లి చొక్కయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు హరీష్ టిఎస్ఎస్‌పి ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. తండ్రి చిన్నప్పుడే మృతి చెందడంతో కష్టపడి చదివి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. కానిస్టేబుల్‌గా ఎంపికైన హరీష్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం గౌడ్, లింగంపల్లి అజయ్, పోతరాజు రవి తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్‌ను నాయకులు కొనియాడారు. అలాగే స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ కూడా హరీష్‌ను సన్మానించాడు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి

*చందుర్తి, ప్రభాతవార్త.*

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో పొట్టి తాటి చెట్టు విత్తనాలను ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ గురువారం నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి లావణ్య మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సహకారంతో హైబ్రిడ్ తాటి విత్తనాలను బీహార్ రాష్ట్రం నుంచి తీసుకు రావడం జరిగిందని, సుమారు 6వేల విత్తనాలను మండలంలోని వివిధ గ్రామాలకు అందజేయడం జరిగిందని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలోనే గీత కార్మికులకు వీటి ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల కోసం నీరా కేఫ్, హైబ్రిడ్ తాటి చెట్లు, సేఫ్టీ



మోకులను అందజేయడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బైరగోని రమేష్, ఎక్సైజ్ సిఐ రాము, వ్యవసాయాధికారి దుర్గా రాజు, గౌడ సంఘం అధ్యక్షులు మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు దశరథం గౌడ్, దేవా గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

## బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు చీరలు

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పూసాల 13, 14వ వార్డులలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఆడ పడుచుల ఆత్మగౌరవం పెంపొందించే



విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ అనేక రకాల పతకాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సెలర్ గుర్రాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పిలు పలువురు పాల్గొన్నారు.

# కష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*

విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. గురువారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 8, 9 వ తరగతులకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు రావూస్ ఈఎన్‌టి ఆసుపత్రి సౌజన్యంతో విద్యార్థులకు షూలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకుని గమ్యాన్ని చేరేందుకు కృషిచేయాలన్నారు. రావూస్ ఆసుపత్రిఅధినేత జివిఎస్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను పూజించాలన్నారు. విద్యార్థులు సమాజంలో మంచి ప్రవర్తనతో ఉండాలన్నారు. విద్యార్థులు విభిన్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదిశగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేత రావూస్ దంపతులను సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఎంపిటిసిలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, ఇంతియాజ్, ట్రస్టు సభ్యుడు పుట్ట శ్రీ హర్ష, పాఠశాలహెచ్ఎం, పల్లెపాటి సంపత్‌రావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కళారత్న అవార్డుకు ఎంపికైన వెంగల అశ్రిత

*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ఫొటో గ్రాఫర్ వెంగల లక్ష్మణ్ కుమార్తె వెంగల అశ్రిత కళారత్న అవార్డుకు ఎంపికయ్యారు. బ హుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా 2023 సంవత్సరానికి గాను కళా రత్న అవార్డుకు వెంగళ అశ్రితను ఎంపిక చేసింది. ఈ మేరకు సంస్థ చైర్మన్ నల్లా రాధాక్రిష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో అవార్డు ఎంపిక ఆహ్వాన పత్రాన్ని అందుకున్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరుగనున్న 4వ కాన్ఫరెన్స్‌లో దేశ వ్యాప్తంగా ఎంపికైన అవార్డు గ్రహీతలకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. చిన్నారి కళా రంగంలో ఎంతగానో రాణిస్తూ



పలువురి మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఈ నేషనల్ కళా రత్న అవార్డును అందజేసిన బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు పానుగంటి రాజలింగంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు ఎల్ఐసీ ఏజెంట్లతో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆత్మీయ సమ్మేళనం

*చిగురుమామిడి, ప్రభాతవార్త*

హుస్నాబాద్ నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్లతో ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ శుక్రవారం రోజున జరిగే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారని హుస్నాబాద్ బ్రాంచీ లియాఫీ (భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య 1964) సంఘ అధ్యక్షుడు పొల్సాని బాపురావు గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఏజెంట్ల సంఘ నూతన భవన నిర్మాణంకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వస్తాయని, ఈ ఆత్మీయ సమ్మేళనంనకు ప్రతి ఒక్క ఎల్ఐసీ ఏజెంట్ మిత్రుడు తప్పకుండా హాజరు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో అందరూ కృషి చేయాలని వారు కోరారు. వీరస్వామి, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

*కమాన్‌పూర్ - ప్రభాతవార్త*

కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో గురు వారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ కొండా వెంకటేష్ పంపిణీ చేశారు. స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసి న కార్యక్రమంలో ఆయన మ హిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో ఇంఛార్జీ ఎంపిడిఓ శేష య్యసూరితో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



# సిఎం కేసీఆర్ నేతృత్వంలో గ్రామాల అభివృద్ధి

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**వెల్గటూర్,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ నేతృత్వంలో గ్రామాలు శరవేగంగా అభివృద్ధి చెందాయని రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని అప్పారావుపేట గ్రామంలో రూ. 20 లక్షల నిధులతో చేపట్టిన నూతన గ్రామ పంచాయతి నిర్మాణం, ప్రభుత్వ పాఠశాల నుండి ఎస్సీ కాలనీ వరకు రూ. 80 లక్షలతో నిర్మిస్తున్న సిసిరోడ్డు, రూ. 5 లక్షలతో నిర్మిస్తున్న మాల సంఘ భవన నిర్మాణానికి రాష్ట్ర సంక్షేమ శాఖమంత్రి కొప్పుల ఈశ్వర్ గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో తొమ్మిదేళ్ల కాలంలో రాష్ట్రం శరవేగంగా అభివృద్ధి జరిగిందన్నారు. రాష్ట్రంలోని అన్ని కులాల సంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టిందన్నారు. దళితుల సంక్షేమానికి ఏ రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో దళితబంధు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు సుమారు 40 వేల మంది కుటుంబాలు దళితబంధు ద్వారా లబ్దిపొందారని, ఆలాగే హుజురాబాద్ నియోజకవర్గంలో 18 వేల కుటుంబాలకు దళితబంధు అందజేసినట్లు తెలిపారు. ఇంకో 10 రోజుల్లో ధర్మపురి నియోజకవర్గంలో 2 వేల మందికి దళిత బంధు అందజేస్తున్నామని ఇందులో ముఖ్యంగా భర్త లేని మహిళలకు మొదట ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ దళితబంధు పథకం ప్రతి సంవత్సరం 3 లక్షలమంది దళితులకు అందజేయనున్నట్లు మంత్రి తెలిపారు. కప్పారావుపేట, శాఖాపూర్ గ్రామాలకు గత కొన్నేళ్లుగా సాగునీటి సమస్య ఉండేదని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడారం చెరువు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని తరలించడంతో మేడారం చెరువు ద్వారా రూ. 12.50 కోట్లతో ఎడమ కాలువ ఏర్పాటు చేయడంతో 13 గ్రామాలకు శాశ్వతనీటి సమస్య పరిష్కారం అవుతుందని ఇప్పటి వరకు 80 శాతం వరకు ఈ పనులు పూర్తి అయ్యాయని ఈ కెనాల్‌కు ఇంకా రూ. 40 లక్షల వరకు అదనంగా మంజూరు చేయడం జరిగిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రికి మద్దతుగా కప్పరావుపేట ఎస్సీ మాల కుల సంఘం ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం మండలంలోని స్తంభంపెల్లి గ్రామ శివారులో రూ. 2 కోట్లతో నిర్మిస్తున్న అంబేద్కర్ విజ్ఞాన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లక్ష్మి, జెడ్పిటిసి బి. సుధారాణి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్, సర్పంచ్ దావుల నీలలక్ష్మణ్, ఎంపిటిసి మూగల రాజేశ్వరిసత్యం, ఉపసర్పంచ్ బత్తిని భరత్, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండి రియాజ్, బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు చల్లురి రాంచందర్‌గౌడ్, సింహాచలం జగన్, ప్రధాన కార్యదర్శి జూపాక కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల సురేష్, యూత్ అధ్యక్షులు బిడారి తిరుపతి, సర్పంచ్‌లు బాలసాని రవిగౌడ్, యాగండ్ల తిరుపతి, బోడకుంటి రమేష్, బొప్పు తిరుపతి, చల్లురి రూపరాణి, అధికారులు తహశీల్దార్ శేఖర్, ఎంపిడివో సంజీవరావు, పిఆర్ఏఈ రాజ్‌కుమార్, నాయకులు పెద్దూరి భరత్, గాజుల సతీష్, బండమీది ముత్తయ్య, పడిదం నారాయణ, బొడ్డు సంతోష్, గాజుల బానేష్, పడిదం వెంకటేష్, కుశనపెల్లి రవి, మాల సంఘం అధ్యక్షులు ఎర్రం తిరుపతి, మహిళలు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పనుల ప్రగతిలో శ్రద్ధ వహించాలి

**- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో నిర్వహించే అభివృద్ధి పనులపై శ్రద్ధ వహించి త్వరగా పూర్తయ్యేల చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సిసి చార్జెస్, ఎల్ఆర్ఎస్, ఇంటింట చెత్త సేకరణ, వర్మి కంపోస్ట్, వందశాతం ట్యాక్స్ కలెక్షన్, పబ్లిక్ ఇన్సిట్యూట్ల క్లీనింగ్‌లపై ఎంపీఓ, డిఎల్పిఒ, విద్యుత్ అధికారులతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీలలో స్ట్రీట్ లైట్, మంచినీటి సరఫరా పనులు సక్రమంగా జరగాలని, వారంలోగా అన్ని గ్రామపంచాయతీలలో వందశాతం ట్యాక్స్ కలెక్షన్ పూర్తిచేయాలని, ప్రతి మాసం వచ్చే కరెంట్ బిల్లులు డ్యూ లేకుండా చెల్లించాలన్నారు. ఎల్ఆర్ఎస్ ద్వారా గ్రామాలలో గతంలో రిజిస్ట్రేషన్ డాక్యూమెంట్లు కలిగి రూ.1000 చెల్లింపులు చేసిన దరఖాస్తులను వెంటనే క్లీయర్ చేయాలన్నారు. సానిటేషన్, ప్రతి గ్రామంలో పారిశుధ్య పనులు, ఇంటింటి చెత్త సేకరణ క్రమం తప్పకుండా నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శుల హాజరు ప్రతిరోజు ఉదయం 9 గంటలలోగా డిఎస్ఆర్ యాప్ ద్వారా నమోదు చేయాలని, లేనిచో కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మండల పంచాయతీ అధికారులు ప్రతివారానికి 4 గ్రామపంచాయతీలు తనిఖీ చేసి సంబంధిత యాప్‌లో నమోదు చేయాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు ఎక్కువ శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీపీఓ వీరబుచ్చయ్య, డిఎల్పిఓలు, ఎంపీఓలు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# విజయరమణారావును విమర్శించే స్థాయి దళారులకు లేదు

**- ప్రభుత్వ పథకాలలో కమీషన్లు తీసుకునేది... మోసం చేసేది మీరు**

**సుల్తానాబాద్, ప్రభాతవార్త:** పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు చింతకుంట విజయరమణ రావును విమర్శించే స్థాయిన మండల బిఆర్ఎస్ నాయకులకు, దళారులకు లేదని కాంగ్రెస్ నాయకులు ప్రకాష్ రావు, సాయిరి మహేందర్, బిరుదు కృష్ణ, చిలుక సతీష్, అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్లు అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ మొన్న బిఆర్ఎస్ మంత్రి కెటిఆర్ పెద్దపల్లికి వచ్చి తన స్థాయిని దిగజార్చుకొని విజయరమణ రావుపై తప్పుడు మాటలు మాట్లాడుతూ కింది స్థాయికి దిగాడని ఆరోపించారు. దళిత బంధువుల్లో మూడు లక్షల కమీషన్లు, బిసి బంధుల్లో లక్షకు 30వేల రూపాయలు తీసుకుంటూ మీరు ఇతరులను చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు. విజయ రమణా రావు గెలిచిన, ఓడిన నిరంతరం రైతులు, ప్రజల మధ్య ఉన్నాడే తప్పా ఏ రోజూ తనను నమ్ముకున్న ప్రజలను మోసం చేయలేదని అన్నారు. సుల్తానాబాద్‌లో మంచినీరు, మానేరు వాగు నుంచి మాజీ ఎమ్మెల్యే విజయ రమణా రావు ఉన్నప్పుడు వచ్చేదని, ఇప్పుడు దాసరి మనోహర్ రెడ్డి గెలిచినప్పటి నుంచి సంవత్సరాలు గడిచినా కూడా సుల్తానాబాద్ మండల ప్రజలకు నీరు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, అయినప్పటికీ మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత అభివృద్ధి చేద్దామనుకుంటే తన భర్త ముత్యం రమేష్ ఏక పక్ష ధోరణితో కౌన్సెలర్లతో విబేధాలు పెంచుకుంటూ అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాడని ఆరోపించారు. సాక్షాత్తు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత భర్త రమేష్‌ను నీవు మున్సిపల్ ఆఫీస్‌కు వెళ్లవద్దని ఆదేశాలు జారీ చేసిన కానీ మున్సిపల్ కార్యాలయంలో తిష్ట వేసి చైర్ పర్సన్ ముత్యం సునీత అధికారాన్ని తన చేతుల్లోకి తీసుకొని ఇష్టానుసారంగా ప్రవరిస్తున్నాడని బిరుదు కృష్ణ ఆరోపించారు. దమ్ముంటే బిఆర్ఎస్ మండల నాయకులు చర్చకు వస్తే మేము సైతం సిద్ధంగా ఉన్నామని, అంబేద్కర్ విగ్రహం సాక్షిగా అక్కడే తేల్చుకుందామని ఆరోపించారు. విజయ రమణా రావు నిరంతరం ప్రజల మనిషని, అట్లాంటి నాయకుడిని విమర్శిస్తే రానున్న రోజుల్లో తగిన గుణ పాఠం చెబుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిద్ధ తిరుపతి, మోబిన్, మెంగాని శ్రీను తదితరులున్నారు.



## రూ.16.80 కోట్లతో నిర్మించిన కోరుట్ల ఆసుపత్రిని ప్రారంభించనున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఈనెల 6న కోరుట్లలో వంద పడకల ఆసుపత్రి భవనాన్ని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 100 పడకల గల ఆసుపత్రిని 16.80 కోట్లతో నిర్మించిన భవనాన్ని ఈనెల 6న మధ్యాహ్నం 2 గంటలకు మంత్రి ప్రారంభోత్సవం చేస్తారని, అనంతరం మినీ స్టేడియంలో జరిగే బహిరంగ సభలో పాల్గొంటారని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్‌ను సందర్శించిన రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మోడల్ స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ సరోజిని దేవి, సూపరిండెంట్ సంతోష్‌లు అకాడమిక్ మానిటర్‌లో భాగంగా మల్లాపూర్ మోడల్ స్కూల్‌ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉత్తమ ఫలితాలు సాధించుటకై తగు సూచనలు అందజేసి పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తుండడం పట్ల ప్రిన్సిపాల్ ఎండి అలీమొద్దిన్‌ను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.

## ఆడ బిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం

**- మహిళలకు అనేక సంక్షేమ పథకాలు**

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**పాలకుర్తి, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ఆడ బిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం నిలుస్తోందని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామంలో నూతన మహిలా భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అదేవిధంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. రామారావుపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా సిఎం కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలోని ఆడపడుచుల కోసం అనేక సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. ఇక్కడ సిఎం కెసిఆర్ అమలు పరుస్తున్న మహిళా సంక్షేమ పథకాలను దేశంలోని ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని అన్నారు. రామగుండంలో మహిళా సాధికారత కోసం విజయమ్మ ఫైండేషన్ ద్వారా అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు.

**రూ.60లక్షల నిధులతో నూతన రోడ్డు నిర్మాణానికి భూమి పూజ**

ఈసాల తక్కళపల్లి గ్రామంలో రూ. 60లక్షల నిధులతో నూతన రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. అదేవిధంగా బిసి సంఘం భవన నిర్మాణానికి, నేత కాని సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం వందేళ్ల ప్రగతిని సాధించిందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టే బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్ర ప్రజలు అండగా నిలవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మరోమారు బిఆర్ఎస్‌ను గెలిపించి సిఎం కెసిఆర్‌చే హ్యాట్రిక్ కొట్టించాలని రామగుండంలో తనకు మరోమారు అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి వ్యాళ్ల అనసూయ రాంరెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రం స్వామి, సర్పంచ్ వేణుగోపాల్ రావు, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఇంజపురి నవీన్, సర్పంచ్‌లు వేణుగోపాల్ రావు, మల్లెత్తుల శ్రీనివాస్, విష్ణు, శైలేష్ తదితరులున్నారు.

